జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 160 | హైదరాబాద్, ఏప్రిల్ 02 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00









# రాజ్‌భవన్- ప్రగతిభవన్ మధ్య మరింత గ్యాప్..!

## ఉగాది వేడుకలకు హాజరు కానీ సీఎం, మంత్రులు!

దేశంలో గవర్నర్‌లు, ముఖ్యమంత్రుల మధ్య వివాదాలు కొత్త కాదు. గతంలోనూ ఉన్నాయి. ప్రస్తుతమూ కొనసాగుతున్నాయి. ఇటీవలే ఆ జాబితాలో తెలంగాణ కూడా చేరింది. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం కే. చంద్రశేఖర్ రావుల మధ్య ఇటీవలి కాలంలో విభేదాలు ఏర్పడ్డాయి. కొత్త సంవత్సరం శుభకృత్‌తో అయినా, ఇద్దరి మధ్య మళ్లీ స్నేహం చిగురిస్తుందా అని అందరూ ఆసక్తిగా చూశారు. స్నేహం మాట అటుంచితే, అసలు మంత్రులు గానీ, టీఆర్ఎస్ నేతలు కనీసం రాజ్‌భవన్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. గత రిపబ్లిక్‌డే నాడు అవి మరింత బహిరంగం అయ్యాయి. తాజాగా కొత్త సంవత్సరం వేడుకలతో ప్రగతిభవన్, రాజ్‌భవన్‌కు మరింత గ్యాప్ పెరిగిందని స్పష్టమైంది. ఉగాది ఉత్సవాలకు రావాలంటూ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించారు గవర్నర్ తమిళసై. రాజ్‌భవన్‌లో నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనాలంటూ ప్రగతి భవన్‌కు ఆహ్వానం పంపారు. కానీ, కేసీఆర్‌తో పాటు మంత్రులు ఎవరూ కూడా రాజ్‌భవన్‌వైపు కన్నెత్తి చూడలేదు. సీఎం, మంత్రులకు ఆహ్వానం పంపినా గైర్హాజరయ్యారు. పోలీస్, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్దగా హాజరుకాలేదు. అటు ఈ వేడుకల్లో ఓ ఫ్లెక్సీ ఇంట్రెస్టింగ్‌గా కనిపించింది. రాజ్‌భవన్‌లో ఉగాది ఫ్లెక్సీలపై కేసీఆర్ ఫోటో ఎక్కడా కనిపించలేదు. ఈ ఉగాది వేడుకలతోనైనా కేసీఆర్ రాజ్‌భవన్‌లో అడుగుపెడతారని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు కూడా కేసీఆర్ హాజరుకాలేదు. గతంలో గవర్నర్‌గా ఉన్న ఈఎస్ఎల్ నర్సింహన్ (మిగతా 3లో..)

# "శుభకృత్' అంతా శుభమే జరగాలి'

## తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు..!



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేరుతోనే శుభాలను మోసుకొస్తున్న 'శుభకృత్'నామ సంవత్సరం, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు సీఎం కేసీఆర్. తెలంగాణ ప్రభుత్వ కృషి, దైవకృపతో పుష్కలమైన నీరు, పచ్చని పంటపొలాలతో తెలంగాణ అలరారుతున్నదని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలకు ఉగాది నుండే నూతన సంవత్సరం ఆరంభమౌతుందని, తమ వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుండే ప్రారంభించుకుంటారని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీరు, వ్యవసాయ రంగాలకు అత్యధికంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని సీఎం తెలిపారు. రైతన్నల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం, దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేనని సీఎం అన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ అనతి కాలంలోనే దేశం గర్వించేలా కనీవినీ ఎరుగని అభివృద్ధిని సాధించిందని సీఎం అన్నారు. (మిగతా 6లో..)

# పండిన పంట అమ్మేదెలా?

## కొనేదెవరు.? ధాన్యంపై అన్నదాతలను దగా చేస్తున్నదెవరు?



హైదరాబాద్ : కేంద్రం పారాబాయిల్డ్ రైస్ అవసరం లేదంటోంది. రాష్ట్రం సొంతంగా కొనేందుకు అవకాశం లేదు. మరి పండిన పంట ఏం చేయాలి? వానాకాలంలో పంట ఇంకా మిల్లర్ల దగ్గర స్టాక్ ఉంది. కొత్తగా వస్తున్న యాసంగి ధాన్యం నిల్వ చేసేందుకు సరిపడా గోదాములు లేవు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా ఉంటే.. పార్లమెంట్ నుంచి గల్లీ దాకా ఈ వ్యవహారం రాజకీయ సెగలు రేపుతోంది. విమర్శలు.. ప్రతి విమర్శలతో దమ్కీ రాజకీయాలు దద్దరిల్లుతున్నాయి.రాజ్యాంగంలోనూ, చట్టాల్లోనూ ఎక్కడా రైస్ లేదని ప్యాడీ అని మాత్రమే ఉందని కేంద్రం (మిగతా 2లో..)

# రాజ్యసభలో చరిత్ర సృష్టించిన బీజేపీ

## తొలిసారిగా 100కి చేరిన సభ్యుల సంఖ్య



ఢిల్లీ: దేశంలో ఓ వైపు కాంగ్రెస్ ప్రాభవం తగ్గిపోతోన్న క్రమంలో ఎన్నికలు జరిగిన ప్రతిసారి భారతీయ జనతా పార్టీ తన బలాన్ని పుంజుకుంటోంది. పలు రాష్ట్రాల్లో వరుస విజయాలతో దూసుకెళ్తోన్న భారతీయ జనతా పార్టీ.. కేంద్రంలోనూ స్పష్టమైన మెజారిటీతో కొనసాగుతోంది. గురువారం జరిగిన ఎన్నికల్లో అస్సాం, త్రిపుర, నాగాలాండ్‌లో ఒక్కో సీటును గెలుచుకున్న బీజేపీ తన చరిత్రలో తొలిసారిగా రాజ్యసభలో 100 మంది సభ్యుల మైలురాయిని సాధించింది. ఆరు రాష్ట్రాల్లోని 13 రాజ్యసభ స్థానాలకు ఇటీవల జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో, బిజెపి పంజాబ్ నుండి ఒక సీటును కోల్పోయింది. అయితే మూడు ఈశాన్య రాష్ట్రాలతో పాటు హిమాచల్ ప్రదేశ్ నుండి ఒక్కొక్క సీటును గెలుచుకుంది. (మిగతా 2లో..)

# హైడ్రోజన్ ఉత్పత్తి రంగంలోకి మేఘా గ్రూప్..

## డ్రిల్‌మెక్‌చే ఇడ్రోజెన స్టార్ట్‌అప్ ప్రారంభం

meil

DRILLMEC DRILLING TECHNOLOGIES

ఢిల్లీ: భావి ఇంధనంగా పరిగణిస్తున్న హైడ్రోజన్ ఉత్పత్తి రంగంలోకి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అడుగు పెడుతోంది. మేఘా గ్రూపు కంపెనీ డ్రిల్‌మెక్ ఎస్‌పీఏ ఈ రంగంలో 35 మిలియన్ యూరోల దాదాపు రూ.300 కోట్లు పెట్టుబడిని పెట్టేందుకు నిర్ణయించింది. హైడ్రోజన్ ఉత్పత్తికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పైరోలిటిక్ కన్వర్టర్ డ్రిల్ మెక్ తయారు చేసింది. ఈ టెక్నాలజీతో హైడ్రోజన్ ఉత్పత్తి, పంపిణీ సులభతరం కానుంది. హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు జియోథర్మల్ ఎనర్జీ ను సైతం డ్రిల్ మెక్ ఉత్పత్తి చేయనుంది. ప్రాసెస్ ఇంజినీరింగ్‌లో 30 ఏండ్లకు పైగా అనుభవం ఉన్న ఇడ్రోజెన ఇంజినీర్లు కన్వర్టర్ను డ్రిల్ మెక్ డిజైన్ చేసింది. (మిగతా 6లో..)

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభాలాషులకు..

## శుభకృత్ నామ

# ఉగాది శుభాకాంక్షలు



**ఉగాది పర్వదినశుభ సందర్భంగా నేడు మా కార్యాలయానికి శెలవు. కావున రేపు పత్రిక వెలువడదు. పున:దర్శనం సోమవారం.**

**-ఎడిటర్**








# అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..

## స్టార్టప్ ఫౌండర్‌కు కేటీఆర్ ఆఫర్..

హైదరాబాద్ : బెంగళూరులో మౌలిక సదుపాయాలు లేవని ఓ స్టార్టప్ కంపెనీ వ్యవస్థాపకుడు చేసిన ట్వీట్‌కు ఇటీవల ఐటీ శాఖ మంత్రి కేటీఆర్స్పందించారు. "మీ బ్యాగ్‌లను ప్యాక్ చేసి హైదరాబాద్‌కు వచ్చేయండి" అని ఆఫర్ చేశారు. డిజిటల్ బుక్ కీపింగ్ స్టార్టప్ అయిన ఖాతా బుక్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవీష్ నరేష్ మార్చి 30న ఓ ట్వీట్ చేశారు. "బెంగళూరులోని హెచ్‌ఎస్ఆర్ లే అవుట్, కోరమంగళ (ఇండియాస్ సిలికాన్ వ్యాలీ)లో (మిగతా 2లో..)




## 96 శాతం వార్షిక ఉత్పత్తి లక్ష్యం సాధించాం: యం.సురేష్



నస్పూర్, ఏప్రిల్ 1, ప్రజాపాలన ప్రతినిధి, శ్రీరాంపూర్ ఏరియా 2021-22 వార్షిక సంవత్సరంలో 96 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం యం.సురేష్ తెలిపారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వార్షిక ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యం 65,80,000 లక్షల టన్నులకు గాను 63,11,272 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 96 శాతం సాధించామని పేర్కొన్నారు. 2022-23 వార్షిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాన్ని సమిష్టి కృషితో అధిగమిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కలుషిత నీటి సమస్యను పరిష్కరించడానికి కార్మికుల కాలనీలో 10 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి కార్మికుల కుటుంబాలకు శుద్ధమైన నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజిఎం పర్సనల్ గోవిందరాజు, డీజిఎం చిరంజీవులు, డీజిఎం ఏరియా వర్క్ షాప్ చంద్రశేఖర్రెడ్డి, డివై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, సీనియర్ పీవో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ రాంరెడ్డి మృతి తీరనిలోటు

### పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత



నస్పూర్, ఏప్రిల్ 1, ప్రజాపాలన ప్రతినిధి, శ్రీరాంపూర్ సీనియర్ జర్నలిస్ట్ యెక్కటి రాంరెడ్డి మృతి తీరని లోటని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. శుక్రవారం ఆయన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ రాంరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీరాంపూర్ ఏరియా జర్నలిస్ట్ గా, వివిధ పాఠశాలల అధినేతగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే. సురేందర్ రెడ్డ్, నస్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, టిఆర్ఎస్ నస్పూర్ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య, వంగ తిరుపతి, అహ్మద్, జక్కుల రాజేషం, చిలుముల రాయమల్లు, యండి. రఫీఖ్ ఖాన్, శ్రీరాంపూర్-నస్పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూపతి రవి, ఉపాధ్యక్షులు శ్రీపతి రాములు, కోశాధికారి నారాయణ రెడ్డి, వైద్య శ్రీనివాస్, సమ్మయ్య, రాజకుమార్ పాల్గొన్నారు.

## విత్తన విక్రయం,నిల్వలపై శిక్షణ



ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు రైతువేదిక వద్ద మండలంలో గల విత్తన డీలర్లకు,సహకార పరపతి సంఘం సీఈవోలకు విక్రయం,వాటి నిల్వలపై శుక్రవారం నాడు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి కొండూరి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి విత్తనాలు క్రయవిక్రయాలపైన, నిల్వల పైన అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేత రిజిస్టర్ అయ్యివుండి, విత్తన నాణ్యతతో పేరొందిన కంపెనీ విత్తనాలనే రైతులకు విక్రయించాలని,ఈ విక్రయించే క్రమంలో సదరు రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి వారంలోనే షాపులో ఉన్నటువంటి విత్తన నిల్వలు,అమ్మకాల సమాచారం ఫారం-డి రూపంలో తమకు అందజేయాలని, ఎవరి షాపు లో నైనా నకిలీ విత్తనాలు అమ్మినా, నిల్వ ఉన్నా వారి లైసెన్సు రద్దుచేసి సంబంధిత డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గత నెలకు సంబంధించిన క్రయవిక్రయాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల విత్తన డీలర్లు,సహకార పరపతి సంఘం సీఈవోలు పాల్గొన్నారు.

## పండిన పంట అమ్మేదెలా?

(మొదటి పేజీ తరువాయి)


కొనాల్సిందే అంటోంది తెలంగాణ ప్రభుత్వం.గతంలో రాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకున్న విధంగా రా రైస్‌ను మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రమంత్రి గోయెల్ అంటున్నారు. కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పదేపదే దమ్కీ ఇస్తున్నారని పార్లమెంటులోనే తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు గోయల్. రా రైస్ ఎంత ఇచ్చినా కొనడానికి సిద్దంగా ఉన్నామని వాళ్లకు ఎంత చెప్పినా ఎందుకు అర్థం కావడం లేదంటూ సంచలన కామెంట్స్ చేశారు పీయుష్. అయితే దమ్కీ ఇస్తుంది కాదని.. మంత్రులు వచ్చినప్పుడు నూకలు తినడం అలవాటు చేసుకోవాలని తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడింది నిజం కాదా అని ప్రశ్నించారు మంత్రి హరీష్‌రావు. పార్లమెంట్ సాక్షిగా దమ్కీ అంటూ చేసిన వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మంత్రి హరీశ్.వాస్తవానికి యాసంగిలో వరి వేయొద్దని ప్రత్యామ్నాయ పంటలే వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అయినప్పటికీ అటు నీరు.. ఇటు విద్యుత్ అందుబాటులో ఉండటంతో 35లక్షలకు పైగా ఎకరాల్లో వరి సాగు చేశారు రైతులు. దాదాపు 80లక్షల ఎకరాల పంట చేతికి వస్తుంది. కేంద్రం రా రైస్ అంటోంది. ఇటు రాష్ట్రం వడ్లనే కొనాలంటోంది. 20 లక్షల టన్నులు మిల్లర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంది. మరో 10లక్షలు స్థానిక విత్తనాలు ఇతర అవసరాలకు వినియోగిస్తారు. మిగిలిన 40లక్షల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు అమోమయంలో ఉన్నారు. ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తే ధర రాదని, తరుగు పేరుతో దోపిడీ పెరుగుతుందనే భయాలూ ఉన్నాయి. మరి దమ్కీ రాజకీయాలు ఆపేసి వెంటనే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేస్తాయా.? అనేది వేచి చూడాల్సిందే.

# పాదయాత్ర చేస్తున్న వైయస్ షర్మిలను టిఆర్ఎస్ నాయకులు అడ్డు కోవటం సరైన పద్దతి కాదు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 ప్రజాపాలన ప్రతినిధి : మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పాదయాత్ర చేయటానికి చట్టపరంగా ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని శాంతియుతంగా ప్రజా సమస్యలు తెలుసు కుంటు ప్రభుత్వం పై పోరాటం చేస్తూ పాదయాత్ర.చేస్తున్న వైయస్ షర్మిలను సూర్యాపేట జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్ర లో భాగంగా మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో కొంత మంది టిఆర్ఎస్ నాయకులు కేసిర్ ఉన్న చిత్ర పటాని చూపిస్తూ షర్మిల గో బ్యాక్ అంటూ గుండాల వైయస్ షర్మిల ప్రసంగాన్ని అడ్డు కోవటం సరైన పద్దతి కాదు ఇది పిరికి పందాలు చేసే పని అన్నారు తెలంగాణ రాష్ట్రం లో మళ్ళీ రాజన్న రాజ్యం రావాలి వైయస్సార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కోన సాగించాలి అని తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి గ్రామం తిరిగి ప్రజా సమస్యలు తెలుసు కోవటానికి ఎండను సైతం లెక్కచేయకుండా ఒక మహిళ నాయకురాలు వైయస్ షర్మిల ప్రజా సమస్యలు తెలుసుకుంటు పాదయాత్ర చేస్తున్న వైయస్ షర్మిల ను అభినందంచాలి కానీ సిగ్గు లేకుండా గుండాల అడ్డు కోవటం రాజకీయ నాయకుల లక్షణాలు కావు ఏదైనా సమస్య ఉంటే ముందుండి చెప్పుకోవాలి దాడులు చేయటం సరైన పద్దతి కాదు ఎందుకు షర్మిల గో బ్యాక్ షర్మిల పార్టీ తోక పార్టీ అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ .షర్మిల మా లెక్కల లేదు అన్నాడు ఇప్పుడు షర్మిల పాదయాత్ర చేస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులతో దాడులు చేయిస్తున్నాడు అంటే షర్మిల అంటే టిఆర్ఎస్ పార్టీకి భయం అని అర్థం అవుతుంది పాదయాత్ర లో వైయస్ షర్మిలకు ప్రజాలనుండి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక ఎలాగైనా పాదయాత్ర కు ఆటంకం కలిగించి గొడవలు సృష్టించాలి ఉద్దేశంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారు అన్నారు ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన బెదిరే నాయకురాలు కాదు మా నాయకురాలు వైయస్ షర్మిల ఒక పవర్ ముందుకు సాగుతోంది తప్ప వెనక అడుగు వేయదు అన్నారు ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన రాజన్న బిడ్డ వైయస్ షర్మిలకు ఆదరణ పెరుగుతుంది కానీ టిఆర్ఎస్ నాయకులు చేసే దాడులకు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు ఎవ్వరు బయపడరు దాడికి ప్రతి దాడి చేయటానికి కూడా సిద్ధంగా ఉంటారు అని గుర్తు చేస్తున్నాం ప్రజా స్వామ్యంలో ఒక పార్టీ నాయకురాలిగా ఎవరికైనా ప్రజా సమస్యలు తెలుసు కోవటానికి హక్కు ఉంటుంది అన్నారు ఇప్పట్టికైన టిఆర్ఎస్ నాయకులు వైయస్ షర్మిలను విమర్శించడం దాడులు చేయటం మానుకోవాలి మళ్ళీ దాడులకు పాల్పడితే వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం అంతటా ఆందోళనలు చేస్తాం అని హెచ్చరిస్తున్నాం ఈ సందర్భంగా వైయస్ షర్మిల ను అడ్డు కోవటాన్ని త్రివంగా ఖడిస్తున్నాం

## పసుల రాంమూర్తి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీగా నియామకం



ఏప్రిల్ 01, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) పసుల రాంమూర్తి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన, పసుల రాంమూర్తిను తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీగా రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్, పసుల రాంమూర్తికి అభినందనలు తెలిపారు. పసుల రాంమూర్తి నియామకం పట్ల పలువురు బహుజనులు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు

## పాఠశాలలో విద్యార్థులు ధ్యానంపై అవగాహన సదస్సు

### జడ్పీఎస్ఎస్ కిష్టాపూర్ లో సెమినార్



జన్నారం, రూరల్, ఏప్రిల్ 01, ప్రజాపాలన: మండల కేంద్రం జిల్లా పరిషద్ సెకండరీ పాఠశాల కిష్టాపూర్ లో విద్యార్థులు ధ్యానం పై మెడిటేషన్ సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జాడి మురళి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వశాంతి సొసైటీ ఆద్వర్యం లో శ్రీ మంగయ్య గురూజీ గారిచే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అయన తెలిపారు. ఎచ్ఎమ్ జాడి మురళి, మంగయ్య గురూజీ లు శుక్రవారం మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ధ్యానం ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఆత్మ విశ్వాసం పెరుగుతూ నైతిక విలువలు పెరుగుతాయని అన్నారు. అమ్మ - నాన్న మరియు గురువులపై ఉన్న గౌరవం పెరుగుతూ చదువుపై ఆశక్తి పెరుగుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ధ్యానం పై అవగాహన సదస్సులో మంగయ్య గురూజీ గారిని ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టౌన్ షిప్ లో నీటి సరఫరాను మెరుగుపరచాలి

### టీబీజీకేఎస్ నాయకులు మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్




బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి గోలేటి టౌన్ షిఫ్ లో కార్మికుల గృహాలకు వేసవి కాలం సందర్భంగా నీటి ఎద్దడి ఏర్పడుతున్నదని తగిన చర్యలు తీసుకొని నీటి సరఫరా మెరుగుపరచాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం గోలేటిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చిన క్రమంలో కార్మికుల, క్వాటర్లకు నీటి సరఫరా ఎక్కువ అవసరమని ఈ సమయంలోనే నీటి కొరత ఏర్పడుతున్నది, ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ వద్ద పంపులు ,మోటర్లు పాతవి అయి, నీటి సరఫరా సమయంలో వాల్వులు, లీకేజీలు అవుతున్నాయని, పైపులైన్లు కూడా మరమ్మతు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు .ఏది ఏమైనా నిరంతరము బొగ్గు ఉత్పత్తిలో కష్టపడుతున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సరిపడే మంచినీటిని అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మిషన్ భగీరథ నీటిని ఏ సమయాలలో అందిస్తున్నారో కూడా కార్మికులకు తెలపాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు ప్రకాష్ రావు, ఏరియా నాయకులు మారిన వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, కుమారస్వామి, అబ్దుల్ సమీ, ఓరం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువులలో పాత లీజు హామీ నెరవేర్చి గంగపుత్రులకు ఉగాది కానుక అందించిన మంత్రి తలసాని!



చేపల చెరువులలో లీజుకు పాత ధరలనే కొనసాగిస్తామని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి, బోడుప్పల్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పాక మధుసూదన్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఐక్య కార్యచరణ సమితి ఛైర్మన్ దీటి మల్లయ్య ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులు ఆయన స్వగృహంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సత్కరించి, ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, పంచాయతీ రాజ్ శాఖా పరిధిలోని చెరువుల్లో చేపల పెంపకం, చేపల వేట పై యాజమాన్య హక్కులను మత్స్య శాఖకు బదిలీ చేయడం వల్ల గంగ పుత్రులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కె. సి.ఆర్.కు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు, మత్స్య కమిషనర్ కు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యాత్మక సొసైటీ లలో గొడవలు లేకుండా ఉండాలంటే సమగ్ర ఫిషరీస్ రక్షణ చట్టం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాచరణ కమిటీ ఛైర్మన్ దీటి మల్లయ్యతో బాటు కన్వీనర్ కైరంకొండ యాదగిరి, అధికార ప్రతినిధులు పాక మధుసూదన్, ఎల్లా ముత్తన్న, కార్యవర్గ సభ్యులు కాపర్తి మోహన్ కృష్ణ, మెట్టు ధన్ రాజ్ తదితరులు హాజరయ్యారు.

## అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

స్టార్టప్‌లు బిలియన్ల డాలర్లు చెల్లిస్తున్నాయి. కానీ అక్కడు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రతిరోజూ విద్యుత్ కోతలు విధిస్తున్నారని" ట్వీట్ చేశాడు. "నాణ్యమైన నీటి సరఫరా, ఉపయోగించలేని ఫుట్ పాత్‌లు" ఉన్నాయన్నారు."భారతదేశంలోని సిలికాన్ వ్యాలీ కంటే ఇప్పుడు చాలా గ్రామీణ ప్రాంతాలు మెరుగైన ప్రాథమిక మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నాయని. పీక్ ట్రాఫిక్‌లో సమీపంలోని విమానాశ్రయం మూడు గంటల సమయం పడుతుందని మరో స్టార్టప్ వ్యవస్థాపకుడు, సేతుకి చెందిన నిఖిల్ కుమార్ తన అభిప్రాయాలను తెలిపారు. "నేను ప్రమాణం చేస్తున్నా. బెంగళూరు ఎంత గందరగోళంగా మారింది. దయచేసి గమనించండి సార్ ం మీరు దీన్ని సరిదిద్దకపోతే, సామూహిక వలస వెళ్తారు! " అని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు కేటీఆర్ స్పందిస్తూ "మీ బ్యాగులు సర్దుకుని హైదరాబాద్ వచ్చేయండి.. మేం ఇక్కడ మంచి మౌలిక సదుపాయాలు, మంచి సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తాం. మా విమానాశ్రయం అత్యుత్తమైంది. త్వరగా నగరానికి రావడం, వెళ్లడం చాలా సులువు. మరీ ముఖ్యంగా మా ప్రభుత్వ దృష్టి 3 మంత్రపై ఉంది" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రాజ్యసభలో చరిత్ర సృష్టించిన బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ చరిత్రలోనే ఈ ఘనత సాధించడం తొలిసారి కాగా.. 1990 నుంచి ఏ పార్టీకి రాజ్యసభలో ఇంతటి మెజారిటీ లేకపోవడం గమనార్హం.రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో భాగంగా ఆరు రాష్ట్రాల్లోని 13 రాజ్యసభ స్థానాలకు ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఇందులో పంజాబ్‌లోని ఐదు స్థానాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ కైవసం చేసుకోగా అస్సాం, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లోని ఒక్కో రాజ్యసభ స్థానాల్లో భాజపా మిత్రపక్షాలు విజయం సాధించాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఐదు స్థానాలు మాత్రం విపక్షాల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అయితే ఇంతవరకు రాజ్యసభ వెబ్‌సైట్ కొత్త జాబితాను ఇంకా తెలియజేయలేదు. ఇప్పుడున్న 97 సీట్లకు కొత్త ఎన్నికల్లో వచ్చిన మూడు సీట్లను కలుపుకుంటే బీజేపీ సంఖ్య 100కి చేరుతుంది. 2014 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభలో మెజారిటీ సాధించినప్పటి నుంచి 245 మంది సభ్యులున్న రాజ్యసభలో మెజారిటీకి చాలా తక్కువగా ఉన్నప్పటికీ, బీజేపీ సభ్యుల సంఖ్య పెరుగుతూనే ఉంది. 2014లో రాజ్యసభలో బీజేపీ బలం 55 కాగా, ఆ పార్టీ పలు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడంతో అప్పటి నుంచి క్రమంగా పెరుగుతూ వస్తోంది.చివరిసారిగా 1990లో ఒక పార్టీకి 100 లేదా అంతకంటే ఎక్కువ సీట్లు వచ్చాయి. 1990 ద్వైవార్షిక ఎన్నికల్లో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 99కి పడిపోయింది. అప్పటి అధికార కాంగ్రెస్‌కు అంతకుముందు 108 మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రాలలో అధికారం కోల్పోయి సంకీర్ణ శకం ప్రారంభమైన తర్వాత కాంగ్రెస్ పతనం కొనసాగింది.అయితే, మరో 52 స్థానాలకు త్వరలో పోలింగ్ జరగనుండగా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్, జార?ండ్ వంటి రాష్ట్రాల్లో ఎదురుదెబ్బ తగులుతుందని భావిస్తున్నందున కాషాయ పార్టీ పట్టు బలహీనపడవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 11 స్థానాల్లో కనీసం ఎనిమిది స్థానాలను గెలుచుకోగలిగిన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి పెద్దగా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ నుంచి పదవీ విరమణ పొందిన 11 మంది రాజ్యసభ సభ్యుల్లో ఐదుగురు బీజేపీకి చెందిన వారే కావడం విశేషం. అయితే ఈసారి మాత్రం ఎనిమిదింటిలో గెలుస్తామనే ధీమాతో ఉంది భారతీయ జనతా పార్టీ.మొత్తం 245 సభ్యులు కలిగిన రాజ్యసభలో భాజపా మెజారిటీ తక్కువగానే ఉన్నప్పటికీ.. 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2014లో బీజేపీ బలం 55గా ఉండగా.. ఆయా రాష్ట్రాల్లో వరుస విజయాలతో రాజ్యసభలోనూ తన బలాన్ని పెంచుకుంటూ వచ్చింది. తాజా ఎన్నికలతో సెంచరీ కొట్టిన బీజేపీ.. మూడు దశాబ్దాల తర్వాత రాజ్యసభలో 100 సీట్ల మార్కును దాటిన పార్టీగా రికార్డు నెలకొల్పింది. 1990లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలం 99కి తగ్గిపోయింది. అలా అప్పటి నుంచి మొదలైన కాంగ్రెస్ పతనం సంకీర్ణ ప్రభుత్వం నాటికి మరింత దిగజారింది.

## అప్పపెల్లి గ్రామంలో పనులు పరిశీలన

### ఎంపీపీ అరిగెల మల్లికార్జున్

ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 01 (ప్రజాపాలన, ప్రతినిధి) : మండలములోని అప్పపెల్లి రూ 24 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సిసి రహదారి నిర్మాణం పనులను ఎంపీపీ మల్లికార్జున్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పనుల్ని నాణ్యతతో పూర్తిచేయాలని లేనియెడల బిల్లు చెల్లింపు నిలిపివేస్తామని అన్నారు. నాణ్యతగా లేనిచోట మళ్లీ పనులు చేపట్టాలని అన్నారు. అలాగే గ్రామములో అను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంటయ్య, సర్పంచులు బాబురావు, వినోద్, సువర్ణ, సాంబయ్య, కోట పోచన్న, కోట మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో " ఆపరేషన్ చబుత్రా"



బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: అర్ధరాత్రి రోడ్లపై జులాయి గా తిరుగుతూ, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా గురువారం రాత్రి బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీసులు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ చబుత్రా" ను నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీస్ పరిధి లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ కోట బాబురావు మాట్లాడుతూ యవకులు అర్ధరాత్రి వేళల్లో,రాత్రి వేళల్లో, ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లు, ఫుట్‌పాత్‌లపై గుంపులుగా, జులాయిగా, తిరుగుతూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తిన్నారని, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్ చేస్తూ, హారన్లు కొడుతూ తిరుగుతున్న యువకులను, అర్ధరాత్రి ప్రధాన కూడళ్ల లలో రోడ్లపై వాహనాలను నిలిపి గుంపులుగా ఉన్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న 45 మంది యువకులను అదుపులోకి తీసుకోని వారి బైక్ లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడవద్దని, ముఖ్యంగా యువకులు, పోకిరీలుగా, అవతారం ఎత్తి, తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, సూచించారు. అంతేకాకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు, వారి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇక ప్రతీ రోజు ఏదో ఒక చోట స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని, అర్ధరాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. యువకులు , చట్టవ్యతిరేకమైన, నేరాల్లో పాల్గొంటే భవిష్యత్ ఉండదని యువకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈస్పెషల్ డ్రైవ్ ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ జీవన్, తాల్లగురిజల పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ రాజశేఖర్, నెన్నేల్ ఎస్ఐ రాజశేఖర్, మరియు 25 మంది సిబ్బంది, 10 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 35 మంది పాల్గొన్నారని ఆయన తెలిపారు. అకస్మాత్తుగా చేపట్టిన "ఆపరేషన్ చబుత్ర" కార్యక్రమం తో బెల్లంపల్లి పట్టణంలో రోడ్లపైన తిరిగే యువకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు అప్పుడప్పుడు పోలీసులు చేపడుతేనే, జులాయిగా తిరిగే యువకులు దారికి వస్తారని, పలువురు అనుకోవడం పోలీసులను ప్రశంసించడం విశేషం.

## పెరుగుతున్న గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల నిరసనగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన




భద్రాద్రి కొత్త గూడెం(ప్రజాపాలన ప్రతినిధి)రోజు రోజుకి ఆకాశానికి అందుతున్న గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్నంగా మోటార్ బైక్ పై గ్యాస్ బండలు పెట్టి తాడుతో లాగుతూ మోయలేని భారం నిరసిస్తూ వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్ సతీష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రతిరోజు పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచుతూ పోతున్నారని గ్యాస్ పై ప్రతి నెల ధరలు పెంచుతున్నారని ఫలితంగా నిత్యావసర వస్తువులకు రెక్కలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇది చాలదు అన్నట్టుగా టోల్గేట్ రేట్లు కూడా మోడీ సర్కార్ పెంచిందని ఎద్దేవా చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏమి తక్కువ తిన్నానా అన్నట్లు విద్యుత్ ఛార్జీలు ఇష్టానుసారం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న ఈ భారాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువకులు ఉద్యమం చేయాల్సిన సమయం వచ్చిందని గుర్తు చేశారు ఇది చూస్తూ మౌనంగా ఇలానే ఉంటే మన దేశాన్ని కూడా శ్రీలంక కు పట్టిన గతే ఈ మోడీ సర్కార్ పట్టిస్తోందని హెచ్చరించారు భవిష్యత్తులో డివైఎఫ్ఐ అన్ని యువజన సంఘాల కలుపుకొని పెద్ద ఎత్తున ఈ ధరల పెరుగుదలకు నిరసనగా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ అజయ్ కుమార్ శ్రీను సతీష్ సంతోష్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 0 1 ఏప్రిల్ ప్రజాపాలన : తెలుగు ప్రజలందరికీ శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పి వికారాబాద్ జిల్లా ప్రజలను ఉద్దేశిస్తూ నేడు తెలుగు నూతన శుభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలకడానికి తెలుగు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఏప్రిల్ 2వ తేదీ శనివారం ఉగాది పండగ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ, మీడియా మిత్రులకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన శుభకృత్ నామ సంవత్సరములో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నేర రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ప్రజలు సహాయ సహకారం అందించాలని కోరారు.

## రాజ్‌భవన్- ప్రగతిభవన్ మధ్య మరింత గ్యాప్..!

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో 2019 సెప్టెంబర్‌లో తమిళిసైని రాష్ట్ర గవర్నర్‌గా నియమించారు రాష్ట్రపతి. అప్పుడు కేసీఆర్‌కు, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మధ్య ఎలాంటి విభేదాలు లేవు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమాలకు సీఎం హాజరయ్యేవారు. కానీ, కాంగ్రెస్ నుంచి వచ్చి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్‌రెడ్డిని గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ప్రతిపాదిస్తూ, సీఎం కార్యాలయం పంపిన ఫైలును గవర్నర్ పక్కన పెట్టడంతో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. అప్పటి నుంచి గవర్నర్, సీఎం దూరం దూరంగానే ఉంటున్నారు. కరోనా సమయంలో ప్రభుత్వం వద్దన్నా, నిమ్స్‌కు వెళ్లడం, కొన్ని విషయాలపై ప్రభుత్వ అధికారుల వివరణ కోరడం, ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఒక బాక్స్‌ను ఏర్పాటు చేయడం, వంటివి గ్యాప్ పెరగడానికి కారణమనే ప్రచారం జరిగింది. కాగా, ఇద్దరి మధ్య విభేదాలు ఏ స్థాయికి వెళ్తాయో వేచి చూడాలి మరీ.

## అన్యమైన విద్యుత్ కోసం తాసిల్దార్ కు వినతి పత్రం

**కిసాన్మోర్చా అధ్యక్షులు రావు హనుమంతరావు**



వెల్గటూర్ , ఏప్రిల్ 01(ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రావు హన్మంత రావు అధ్వర్యంలో నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని బి.జె.పి నాయకులతో కలిసి శుక్రవారం వెల్గటూర్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు పిలుపుమేరకు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ వెల్గటూర్ మండలంలో వరి పిలక దశలో ఉన్నా వరి పంటను ఆదుకోవాల్సింది గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన తెలిపి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం,ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ గౌరవ కొమ్ము రాంబాబు, మరియు కిసాన్మోర్చ జిల్లా నాయకులు బండి రవి, సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల శేఖర్ మండల కిసాన్మోర్చ ఉపాధ్యక్షులు అతై విజయ్, గడ్డం మల్లా రెడ్డి, జిడుగు కొమురయ్య, చెల్పూరి మల్లయ్య, బుద్దె పోచయ్య, అయితె స్వామి, రవి , గంగాధర్, కార్యకర్తలు శీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ మహా వీర వనిత

**సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



వెల్గటూర్, ఏప్రిల్ 01 (ప్రజాపాలన ప్రతినిధి) : చాకలి ఐలమ్మ మహా వీరవనిత నైజాం నిరంకుశ పాలనకు ప్రజల నుండి గళం విప్పి ప్రజల కోసం పోరాడిన గొప్ప మహిళ ఐలమ్మ అని తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో రజక సంఘం అభ్యర్థన మేరకు విగ్రహ దాత టి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎం.పి.పి. పోనుగోటి శ్రీనివాసరావుతొ కలిసి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ప్రాంత ప్రజల కోసం ఎన్నో వ్యయప్రయాసలకు గురియైన వెనుక అడుగు వేయని వీరవనిత అని మంత్రి కొనియాడారు. పొనుగోటి మాట్లాడుతూ మన కోసం పోరాడిన ఐలమ్మ అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.కునమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్.పి.టి.సి.బి సుధారాణి రామస్వామి, స్థానిక సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, సహకార సంఘాల అధ్యక్షులు గోలి రత్నాకర్, గూడ రామ్ రెడ్డి, టి.ఆర్.ఎస్ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం జగన్, జూపాక కుమార్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏలేటి కృష్ణారెడ్డి, కోటిలింగాల ఆలయ కమిటీ అధ్యక్షులు పదిరె నారాయణరావు, ఎం.పి.టి.సి పెద్దూరి హారిక భరత్ కుమార్, గంద్ర నరసింగరావ్, చల్లూరి రామచంద్ర గౌడ్, పత్తిపాక వెంకటేష్,కొప్పుల సురేష్,మూగల సత్యం, చాకలి ఐలమ్మ మండల రజక కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్యాల కుమార్, కార్యదర్శి కొదురుపాక అనిల్, కోశాధికారి కాలవ రమేష్, పుట్టపాక తిరుపతి, పొట్లం చర్ల సతీష్, కొదురుపాక శ్రీనివాస్, పుట్టపాక రాజయ్య, పుట్టపాక తిరుపతి, పుట్టపాక నరేందర్ సబ్బు సత్తయ్య రాఖేష్, నరేందర్, మధు మండల రజక సంఘం నాయకులు మహిళలు, సర్పంచులు ఎం.పి.టి.సి.లు టి.ఆర్.ఎస్ పార్టీ నా యకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పెద్దమ్మ తల్లి వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



పాల్వంచ(ప్రజాపాలన ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో గల కేశవ పురం-జగన్నాథపురం గ్రామంలో గల శ్రీ కనక దుర్గ దేవస్థానం(పెద్దమ్మ గుడి)లో ప్రతి సంవత్సరం శ్రీ దేవి వసంత నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఉగాది పండుగ అనగా శనివారం నుంచి శ్రీరామ నవమి అనగా ఆదివారం వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీ దేవి వసంత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సంకటాల శ్రీనివాస్ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ ఉత్సవాలను 2-04-2022 శనివారం స్థానిక ఎమ్మెల్యే వనమ వెంకటేశ్వరరావు దంపతులచే కలశ స్థాపన,గణపతి పూజ, పుణ్యవహచనం,పంచగవ్వ ప్రాసన,బుత్వి కారణ, మండపారదన, దీక్ష వస్త్ర ధారణ,అఖండ దీపారాధన,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించ బడునని,తదుపరి రోజు నుంచి ప్రతి రోజు మహన్యసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకములు,మరియు మధ్యాహ్నం నుంచి అమ్మ వారికి లక్ష మల్లె పూలతో కుసుమార్చన,రాత్రి7-30 గంట లకు నిరాజన మంత్ర పుష్పము నిర్వహించబడునని,ఇట్టి ఉత్సవాలను దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహివతి రామలింగం, ధర్మకర్తలు గంధం వెంగళరావు, ముత్యాల ప్రవీణ్ కుమార్,అడెపు చిన్న వెంకట రామయ్య, బండి చిన్న వెంకటేశ్వర్లు,నందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, మలోత్ నువాలి, కటారపు లక్ష్మీ నారాయణ, కిలారు నగమలేశ్వరావు,ఎస్ వి ఆర్ కే ఆచార్యలు,బేతం శెట్టి విజయ కుమార్ సూచనలు,సలహాలు మేరకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల సమయంలో భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని,ఎంతో వైభవంగా నిర్వహించ బడు ఈ ఉత్సవాలలో పాల్గొని, అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## సీఎల్పీ నేత చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జయప్రదం చేయండి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు



బోనకల్, ఏప్రిల్01 ప్రజా పాలన ప్రతినిధి: మధిర శాసనసభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేడు బోనకల్ మండలంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు,డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక మండల ప్రధాన కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పాదయాత్రకు ప్రతి గ్రామం నుంచి కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు, వివిధ రాజకీయ అనుబంధ పార్టీల నాయకులూ సంఘీభావం తెలిపేందుకు అధిక సంఖ్యలో పాల్గొని భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా సీఎల్పీ నాయకులు అడుగులు వేస్తున్నారని, గ్రామాల్లో రైతులు, కార్మికులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకురావాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గూగులోత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, మీసేవ కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య బద్రు నాయక్, బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీను, ఆయా గ్రామాల సర్పంచ్లు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



వెల్గటూర్, ఏప్రిల్ 01(ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలంలోని కప్పరావు పేట పాఠశాలలో శుక్రవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉగాది ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అంగన్వాడి ఉపాధ్యాయురాలు మౌనిక పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం మాల నూతన కార్యవర్గం ఎన్నిక



కోరుట్ల, ఏప్రిల్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణములోని బాలాజీ రోడ్డు అంబేద్కర్ యువజన సంఘం మాల నూతన కార్యవర్గం శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దామా రమేష్, ఉపాధ్యక్షులు గాలి సురేష్, కోశాధికారి మైస శ్రీకాంత్, కార్యదర్శి నిమ్మ పెద్ద లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి భూపెల్లి నాగేష్, కార్యవర్గ సభ్యులు ధామ రంజిత్ కుమార్, నిమ్మ రాజం, బద్ది బాలరాజు,కోడి పెల్లి భూమయ్య,కొడిపెల్లి తిరుపతి,అచ్చు దేవయ్యలని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

## పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ



భద్రాద్రి కొత్త గూడెం(ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం త్వరలో నోటిఫికేషన్ ప్రకటించనుంది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారం మరియు కరకగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందేందుకు వీలుగా కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్ పూర్తి చేసి విద్యార్హత జిరాక్స్ పత్రాలతో జతచేసి ఏడూళ్ళ బయ్యారం మరియు కరకగూడెం పోలీస్ స్టేషన్లలో అందజేయాలని బి. రాజా గోపాల్,ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారు చెప్పారు . నిరుద్యోగ యువకులు పోలీసు శాఖ తరపున నిర్వహించే ఈ ఉచిత కోచింగ్ సెంటర్ సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖలో ఉద్యోగాలు పొందాలని సూచించారు. బి. రాజా గోపాల్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏడూళ్ళ బయ్యారం.సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు టీ.వీ.ఆర్. సూరి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏడూళ్ళ బయ్యారం, 9440904283,జి. ప్రవీణ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ,కరకగూడెం 9515079266




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థాపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమానందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం


శనివారం 02, ఏప్రిల్ 2022

## కార్మిక వలసలు ఉభయతారకం

పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్ని తన తప్పును సరిదిద్దుకున్నారు. బిహారీ వలస కార్మికుల గురించి ఆయన చేసిన అవహేళనాత్మక వ్యాఖ్యలను పంజాబ్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. అమెరికా ప్రభుత్వం హెచ్ 1 బి వీసాల సంఖ్యను తగ్గించేందుకు సంల్పించినప్పుడు కూడా ఇలాగే జరిగింది. అమెరికన్ల ఒత్తిడి మూలంగా వాషింగ్టన్ పాలకులు ఆ సంకల్పాన్ని విరమించుకున్నారు. బాగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ నిపుణ వలస కార్మికులకు సాదర స్వాగతం పలుకుతున్నాయి. నైపుణ్యం లేని కార్మికుల వలసలు కూడా ఆతిథేయి ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మేలు చేస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యేక నైపుణ్యాలు లేని కార్మికుల వలసల వల్ల ఆ సంపన్న దేశాల ప్రజలు అధునాతన నైపుణ్యాలు అవసరమైన కార్యకలాపాలలో నిమగ్నం కాగలుగుతున్నారు. ఉదాహరణకు బిహార్ నుంచి పంజాబ్‌కు వలస వచ్చిన అనిపుణ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్లుగా, పంటకోత, నూర్పిడి, ఇతర కాయకష్టం పనులు చేస్తున్నారు. దీనివల్ల నవీన నైపుణ్యాలు గల పంజాబ్ రైతులు మార్కెట్లో ఆయా పంటల ధరలు మొదలైన అంశాలపై తమ దృష్టిని కేంద్రీకరించగలుగుతున్నారు. నవీన వ్యవసాయ నైపుణ్యాలు అంతగా లేని కార్మికుల వలసల వల్ల పంజాబ్ రైతులు మరో ప్రయోజనం పొందుతున్నారు. మరింత భూ విస్తీర్ణంలో విస్తృతంగా వివిధ పంటలు సాగు చేయగలుగుతున్నారు. సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో దిగుబడులూ పెరిగి రైతులు లబ్ధి పొందుతున్నారు. వలసవచ్చిన శ్రామికులు, రైతుల కంటే ఎక్కువగా పొలాలు దున్నడం, నాట్లు వేయడం, కోతలు, నూర్పిడి పనులు చేయగలుగుతారు. మరో ప్రయోజనమేమిటంటే ఆతిథేయి రాష్ట్రంలో వ్యవసాయ కూలీ రేట్లు తగ్గిపోతాయి.కార్మిక వలసలు వారిని సరఫరా చేసే రాష్ట్రం లేదా దేశానికి కూడా పలు ప్రయోజనాలను సమకూర్చుతాయి. నిరుద్యోగం తగ్గిపోతుంది. బిహార్‌లో నేడు వ్యవసాయ కార్మికుని దినసరి వేతనం రూ. 400గా ఉంది. రాష్ట్రానికి చెందిన వ్యవసాయకూలీలు అత్యధిక సంఖ్యలో పంజాబ్ మొదలైన రాష్ట్రాలకు వలస వెళ్ళడం వల్ల కార్మికుల లభ్యత తగ్గిపోయింది. తత్ఫలితంగా బిహార్‌లో ఉన్నవారికి కూలీ రేట్లు పెరిగాయి. మరి కార్మికులు వలసపోకపోతే వారు పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోనే అందుబాటులో ఉండగలుగుతారు. అప్పుడు వారి కూలీరేట్లు అనివార్యంగా రూ.400 నుంచి రూ.300కి తగ్గిపోతాయి.వలస కార్మికులు స్వదేశం లేదా స్వరాష్ట్రంలోని తమ కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి పెద్ద మొత్తాల్లో లేదా ఎంతో కొంత డబ్బును పంపడం పరిపాటి. ఉదాహరణకు కేరళ ఆర్థిక వ్యవస్థ చాలవరకు ఇలాగే గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల నుంచి అందుతున్న డబ్బుపైన ఆధారపడి ఉంది. కార్మికుల వలసలు ఆతిథేయి రాష్ట్రం/ దేశానికే కాకుండా వారిని సరఫరా చేస్తున్న రాష్ట్రాలు, దేశాలకు కూడా ఇతోధిక లబ్ధిని సమకూరుస్తున్నాయి. ఈ కారణం వల్లే చన్ని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం అనివార్యమయింది. మహారాష్ట్ర ప్రజలు మహారాష్ట్ర నవ నిర్మాణ్ సమితి నాయకుడు రాజ్ థాకరేను ఆదరించకపోవడానికి కూడా వలస వచ్చిన వారి పట్ల ఆయన వ్యతిరేకతే కారణమని స్పష్టంగా చెప్పక తప్పదు. వలస కార్మికులతో ఆతిథేయి దేశ ప్రాథమిక సదుపాయాలపై అనివార్యంగా అదనపు భారం పడుతుంది. దీనివల్ల ఆతిథేయి రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. అయితే ఆయా సదుపాయాల మెరుగుదల, అభివృద్ధికి అయ్యే వ్యయం, వలస కార్మికుల వల్ల సమకూరుతున్న లబ్ధితో పోల్చినప్పుడు చాలా తక్కువేనని చెప్పవచ్చు. పంజాబ్ ఆర్థిక వ్యవస్థే ఇందుకొక నిదర్శనం. ఒక వైపరీత్యం ఏమిటంటే ఇతోధిక లబ్ధి సమకూరుస్తున్నప్పటికీ స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం వలస కార్మికుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం జరుగుతోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయవేత్తలు స్వార్థ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించవచ్చుగానీ అది ఆతిథేయి రాష్ట్రాల ప్రజల శ్రేయస్సుకు ఎంతమాత్రం దోహదం చేయదు.సాధారణ కార్మికుల విషయం అటుంచి విద్యాధికుల వలసలు తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. బిహార్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్ అధికారులు ఢిల్లీలో గృహాలు నిర్మించుకుని, శాశ్వతంగా ఢిల్లీలో స్థిరపడుతున్నారు. దీనివల్ల వారి సేవలు స్వరాష్ట్రానికి కొరవడుతున్నాయి. బిహార్ అభివృద్ధికి నష్టం జరుగుతోంది. అదే విధంగా ఇంజనీరింగ్ పట్టభద్రులు మన దేశం నుంచి అమెరికాకు వలసపోవడం పరిపాటిగా ఉంది. ఈ వలసల వల్ల మనం అనేక విధాలుగా చాలా నష్టపోతున్నాం. మరి ఈ మేధో వలసలను అరికట్టడం ఎలా? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పాలనా పరిస్థితులు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ వలసలు అనివార్యమవుతున్నాయి.

బిహార్‌కు చెందిన ఒక వ్యాపారి సూరత్‌కు వలసపోయి అక్కడ ఒక జౌళి ఫ్యాక్టరీని నెలకొల్పుతాడు. కార్మికులు కూడా బిహార్ నుంచి సూరత్‌కు వలసపోయి ఆ వ్యాపారి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో పని చేస్తుంటారు. అలా ఫ్యాక్టరీ యజమాని, కార్మికులు ఇరువురూ బిహార్‌కు చెందినవారు. మరి ఇదే కృషిని వారు బిహార్‌లో ఎందుకు చేయలేకపోయారు? సూరత్‌కు ఎందుకు రావలసివచ్చింది? బిహార్‌లో పరిపాలన సక్రమంగా లేకపోవడం వల్లనే అని చెప్పక తప్పదు. అక్కడి బ్యూరాక్రసీ వ్యాపారవేత్తలకు అనుకూలంగా వ్యవహరించి రాష్ట్రానికి మేలు చేయడానికి బదులు, వారి నుంచి స్వార్థానికి డబ్బు గుంజుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం పరిపాటి. తత్కారణంగానే బిహారీల వలసలు. పరిష్కారమేమిటి? కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలలో పరిపాలనా పరిస్థితులను మెరుగుపరచడమే. వ్యాపారవేత్తలు, నిపుణ కార్మికులు స్వరాష్ట్రంలోనే ఉండేలా పాలనా వ్యవస్థలను తీర్చిదిద్ది సుపరిపాలనను అందించాలి. అప్పుడే కార్మికులు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేయగలుగుతారు. తమ పాలన అధ్వాన్నంగా ఉన్నప్పుడు వలసలను వ్యతిరేకించడం వల్ల కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలకు ఎటువంటి ప్రయోజనం సమకూరదు. రాష్ట్రాభివృద్ధికి దోహదం జరగదు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని వలసలను మనం స్వాగతించాలి. పాలనా పరిస్థితులను విధిగా మెరుగుపరచాలి. అప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి, ప్రజాసంక్షేమం సుసాధ్యమవుతాయి.

# విద్య భారతీయీకరణ ఎలా?



మనవిద్యా రంగాన్ని భారతీయీకరణ చేసుకోవాలి. ఈ విషయమై మరో అభిప్రాయానికి తావులేదు. అయితే మనం అడగవలసిన అసలు ప్రశ్న (ఇదే ఎవరూ అడగని ప్రశ్న సుమా!) ఆ భారతీయీకరణ ఏ విధంగా జరగాలి? వలసపాలకులు ప్రవేశపెట్టిన విద్యకు భారతీయ మెరుగులు పెట్టుకోవడమేనా? లేక దాని రూపం, సారాన్ని మౌలికంగా మార్చివేసుకోవడమా? ఏది ఏమైనా వర్తమాన సందర్భం, అవసరాలను సంపూర్ణంగా పరిగణనలోకి తీసుకోవడంతో పాటు మన అనూచాన జ్ఞాన సంప్రదాయాలకు ఆ ప్రక్రియ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరమున్నది.ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఇటీవల హరిద్వార్‌లో ఒక విద్వత్ సభలో ప్రసంగిస్తూ ఈ అంశంపై చర్చను పురిగొల్పారు. మన విద్య 'భారతీయీకరణ' అవ్వాలని వాదిస్తూ, అందుకు మనం థామస్ బాబింగ్టన్ మెకాలే వారసత్వాన్ని అధిగమించి మన మూలాల్లోకి వెళ్లవలసిన అవసరముందని ఆయన ఉదాటించారు. 'మన సంస్కృతి విశిష్టతలపై అవగాహన పెంపొందించుకుని, 'ఆత్మనూన్యతా భావాన్ని' విడనాడి, మన మాతృభాషల వికాసానికి అంకితమవ్వాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. దీనిని ఎవరైనా విద్య 'కాషాయీకరణ' అని ఆరోపిస్తే?! అసలు 'విద్యను కాషాయీకరిస్తే తప్పేమిటి?' అని సంభావ్య విమర్శను ఉపరాష్ట్రపతి ప్రశ్నించారు. మీడియా ఈ ప్రశ్నకే ప్రాధాన్యమిచ్చి, భారతీయీకరణ గురించిన ఆయన ప్రధాన వాదనను పట్టించుకోలేదు!మరో రెండు ఇటీవలి పరిణామాలు విద్య భారతీయీకరణ అంశం ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పాయి. పాఠశాల పాఠ్య ప్రణాళికలో భగవద్గీత బోధనను భాగం చేయనున్నట్టు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. భగవద్గీతపై సుప్రసిద్ధ వ్యాఖ్యానాలను చదవడంతో పాటు గీతా శ్లోకాలను వల్లె వేయడాన్ని బాలలకు నేర్పనున్నారు. మరే ఇతర మత గ్రంథాలను పాఠశాల పాఠ్య ప్రణాళికలో చేర్చనున్నట్టు గుజరాత్ ప్రభుత్వ ఉత్తరువు ప్రస్తావించలేదు.రాజ్యసభలో ఇటీవల బీజేపీ సిద్ధాంతకర్త రాకేష్ సిన్హా ప్రవేశపెట్టిన ఒక ప్రైవేట్ సభ్యుని తీర్మానంపై చర్చ జరిగింది. పురాతన భారతీయ జ్ఞాన సంప్రదాయాలను పునరుజ్జీవింప చేసేందుకూ రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పరిశోధనా కేంద్రాలను నెలకొల్పాలని సిన్హా తీర్మానం ప్రతిపాదించింది. భారతీయులు తమ సొంత జ్ఞాన సంప్రదాయాలకు దూరం కావడానికి మెకాలే బాధ్యుడని సిన్హా గట్టిగా అభిప్రాయపడ్డారు. నిజానికి ఈ రెండూ పరిణామాలకూ ప్రతిస్పందన చెప్పుకోదగిన విధంగా రాలేదు. దేనిపైనా ఎలాంటి వివాదమూ చెలరేగలేదు. అయితే వచ్చిన ప్రతిస్పందనలు ఊహించిన విధంగానే ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వ ఉత్తర్వు, అధికరణ 28 కింద దేశ పౌరులకు లభించిన మత స్వాతంత్ర్య హక్కును ఉల్లంఘించడమేనన్న విమర్శ వచ్చింది. ఇందులో సహేతుకత లేకపోలేదు. అలాగే 'భారతీయీకరణ'నూ, 'కాషాయీకరణ'నూ ఏకం చేయడంపై విమర్శలు వచ్చాయి. పురాతన భారతీయ జ్ఞాన సంప్రదాయాలకు సంబంధించిన అభ్యర్థన కేవలం బ్రాహ్మణ విద్వత్ సంప్రదాయాలను ప్రోత్సహించడానికే కాదా అని కొంతమంది ప్రశ్నించారు.విద్య భారతీయీకరణపై చర్చలు అలా ప్రారంభమై ఇలా ముగుస్తున్నాయి. ఎవరో ఒకరు ఒక అపరిపక్వ ప్రతిపాదన చేస్తారు. దానిపై పెద్ద ఎత్తునే చర్చలు జరుగుతాయి. ఆ చర్చలు సారహీనమైనవని చెప్పక తప్పదు. మరి అవి పౌర అవగాహన నిశితమయ్యేందుకు ఎలా తోడ్పడుతాయి? ప్రశంసలు వర్షిస్తాయి. అయితే అదే తీరులో పరిహాసాలూ ఎదురవుతాయి. అప్పుడప్పుడూ పాఠ్య ప్రణాళికల్లో చిన్న చిన్న మార్పులు చేర్పులు చేయడం కద్దు. వాటిని ఆహ్వానించేవారూ, వ్యతిరేకించేవారూ ఆవేశాలకు లోనుకావడం కద్దు. సైద్ధాంతిక సమరాలు భీషణంగా జరుగుతాయి. అయితే ఆ వాగ్యుద్ధాల ప్రభావం బోధన, అభ్యసనంపై ఏ మాత్రం ఉండదు! ఈ పరిస్థితినే నేను ఒకప్పుడు బధిరుల సంవాదంగా అభివర్ణించేను.విద్య భారతీయీకరణ విషయంలో ప్రాబల్య దృక్పథాన్ని ప్రోత్సహించేది సాధారణంగా బీజేపీ-రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారేనని చెప్పవచ్చు. భారతీయీకరణ విషయంలో ఈ దృక్పథాన్ని పాకశాస్త్ర పరిభాషలో 'తడ్కా' దృక్కోణంగా పేర్కొనవచ్చు. వలసపాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన విద్యా విధానాన్ని సమూలంగా మార్చివేయాలని ఈ దృక్పథం కోరదు. భారతీయతా మెరుగులను అద్దుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే వలసపాలనాయుగ విద్య అనే వంటకానికి మన సంప్రదాయ తాళింపులు వేసి భారతీయ సుగంధాన్ని సమకూర్చడం. ఈ దృక్పథం ప్రకారం విద్యా విధాన పత్రాలలో పురాతన భారతీయ విద్యా సంప్రదాయాల ప్రస్తావన ఉంటుంది. 'గురు-శిష్య పరంపర' మహత్వాన్ని ఘనంగా ఆమంత్రిస్తుంది. దానితో పాటు భారత్ మాత్రమే 'జగత్ గురు' అనే భావన గురించి మహా ఆడంబరపూర్వకంగా చాటుతుంది. జాతీయ విద్యా విధానం-2020 ప్రధానంగా ఈ దృక్పథాన్నే అనుసరించింది పాఠ్య ప్రణాళికల్లో నైతిక విద్య పేరిట హిందూ మత గ్రంథాల నుంచి ఉటంకింపులు బహుళంగా ఉంటాయి. ఇతర మత సంబంధిత, సాంస్కృతిక సంప్రదాయాలను ఉద్దేశపూర్వకంగా వదిలివేయడం జరుగుతుంది, అంతిమంగా ఇది లౌకికవాదం వెర్సెస్ మత సంబంధ హక్కుల గురించిన చర్చగా పరిణమిస్తుంది. గుజరాత్ ప్రభుత్వం కూడా తన ఉత్తర్వు ద్వారా ఇదే సాధించింది. ఈ దృక్పథం విద్య భారతీయీకరణ విషయాన్ని ఒక అల్ప లేదా అప్రధాన అంశంగా చేసింది. మరి దాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారంటే ఆశ్చర్యమేముంది? అధునాతన వైజ్ఞానిక సత్యాలు పురాతన శాస్త్ర గ్రంథాలలో ఉన్నాయని ఘంటాపథంగా చెప్పడం విదూషకత్వం కాకపోవచ్చునేమో గానీ అది నేటి యువ తరాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించడమే. పురాతన గతంలో అతి నవ్య వర్తమానాన్ని చూడడాన్ని చరిత్రకారులు అంగీకరించడం లేదు. అటువంటి ప్రయత్నాన్ని ఒట్టి జిమ్మిక్‌గా విద్యావేత్తలు ఖండిస్తున్నారు. యావత్ దేశ జనాభాపై హిందూ మతగ్రంథాలను రుద్దడం సబబు కాదని లౌకికవాదులు స్పష్టం చేస్తున్నారు. కేవలం బ్రాహ్మణీయ జ్ఞాన రూపాలకు ప్రాధాన్యమిచ్చి, ఇతరత్రా లభ్యమవుతున్న జ్ఞాన వనరులను ఉపేక్షించడం పట్ల సామాజిక న్యాయసాధనా కార్యకర్తలు తీవ్ర ఆక్షేపణలు తెలుపుతున్నారు. విద్యారంగానికి సంబంధించిన ప్రముఖులు సంప్రదాయ భారతీయ జ్ఞాన వనరులను అంగీకరిస్తున్నప్పటికీ వారు వాస్తవానికి ఆధునిక పాశ్చాత్య విద్యను, దాని సకల అవలక్షణాలతో ప్రోత్సహిస్తున్నారు.ఇది ఒక విద్యా బోధనాశాస్త్రపరమైన విపత్తు, సాంస్కృతిక విషాదం, ఒక జాతీయ అవమానం. మహాత్మాగాంధీ సుప్రసిద్ధ మాటలను మనం ఈ సందర్భంగా గుర్తుచేసుకుని తీరాలి. 'అన్ని దేశాల, సకల సంస్కృతుల పవనాలు వీలైనంత స్వేచ్ఛగా నా గృహంలోకి రావాలని నేను కోరుకుంటున్నాను. అయితే అవి నన్ను ఏ విధంగానూ ప్రభావితం చేసేందుకు నేను అంగీకరించను' అని గాంధీజీ అన్నారు. అయితే ఈ మాటల వెన్వెంటనే ఆయన విస్పష్టంగా ఒక వ్యాఖ్య చేశారు: 'ఇతర ప్రజల గృహాలలో ఒక ఆక్రమణదారుగా, ఒక బిచ్చగాడుగా, ఒక బానిసగా నివసించేందుకు నేను తిరస్కరిస్తున్నాను'. ఈ వ్యాఖ్యను మనం అరుదుగా మాత్రమే గుర్తు చేసుకోవడం చాలా శోచనీయం. వర్తమాన భారతదేశంలో ఆధునిక విద్యగా పరిగణన పొందుతున్న దానికి ఆ వ్యాఖ్య ఒక కచ్చితమైన స్మృత్యంజలి కాగలదు. పాశ్చాత్య జ్ఞాన మందిరంలో ఆక్రమణ దారులుగా, బిచ్చగాళ్లుగా, బానిసలుగా బతికేందుకే ఆ 'ఆధునిక విద్య' మనకు శిక్షణనిస్తోంది! విద్య భారతీయీకరణ గురించి కొత్త దృక్కోణంతో ఆలోచించవలసిన అవసరమున్నది. ఈ ప్రత్యామ్నాయ దృక్పథాన్ని ఆచార్ లేదా మురబ్బా దృక్పథంగా పేర్కొనవచ్చు. తడ్కా పద్ధతిలో వంటకం సిద్ధమైన తరువాత తాళింపులు వేస్తాం. అయితే ఆచార్ అంటే ఊరగాయ పద్ధతి. ఇది అసలు పదార్థాన్ని మెల్లగా ఒక రుచికర భక్ష్యంగా మార్చివేస్తుంది. విద్య విషయంలో కూడా ఇటువంటి పద్ధతి మనకు అవసరం. అసలు విషయ సామగ్రి పాశ్చాత్య ప్రపంచం లేదా భారత్ లేదా మరే దేశం నుంచైనా రావచ్చు. భారతీయీకరణ అంటే జాతీయ సరిహద్దుల ప్రాతిపదికన జ్ఞాన వనరును వదిలివేయడం కానేకాదు. అయితే ఆ పదార్థం మన భారతీయ సందర్భంలో మిళితమైపోవాలి. మన వర్తమాన అవసరాలకు ప్రతిస్పందించాలి. మన మేధా సంప్రదాయాలను మిళితం చేసుకునే విధంగా ఉండాలి. ఈ ప్రక్రియ మెల్లగా, అయితే ప్రగాఢంగా, సారవంతంగా జరుగుతుంది. ఈ ప్రత్యామ్నాయ దృక్పథం ఫలప్రదమవ్వాలంటే కొన్ని విధానపరమైన చర్యలు అనివార్యంగా తీసుకోవాలి. అవేమిటో చూద్దాం.తొలుత భాషాపరమైన విచక్షణ ప్రశ్నించేందుకు, ఆంగ్ల మాధ్యమం పేరిట సాగుతున్న విద్యాబోధన ఆటవికతను నిలిపివేసేందుకు రాజకీయ ధైర్య సాహసాలు చూపాలి. విద్యావేత్తలు, భాషాకోవిదులు, మేధా వికాస మనోవైజ్ఞానికులు నొక్కి చెపుతున్నట్టుగా ఆంగ్లంతో సహా పలు భాషలను నేర్పుతూ బోధన అంతా మాతృభాషలోనే జరిగే విధంగా చూడాలి. రెండోది పనిచేస్తూ నేర్చుకోవడం అనేది భారతీయీకరణలో ప్రధానాంశంగా ఉండి తీరాలి. పాఠ్య ప్రణాళికలో భౌతికశ్రమకు స్థానం కల్పించాలి. చేతి పనులు, హస్తకళలు నేర్పడం ద్వారా శ్రమ గౌరవాన్ని చిన్నతనం నుంచే బాలబాలికలకు నేర్పాలి. మన సంప్రదాయ విద్యా పద్ధతుల అవరోధాలను అధిగమించేందుకు ఇది తప్పనిసరి. మూడోది మౌలిక విజ్ఞానశాస్త్రాలు, సాంకేతిక విజ్ఞానంతో సహా అన్ని విద్యా విభాగాలలోనూ బోధన, అభ్యసనం అనేవి భారతీయ సందర్భానికి అనుగుణంగా ఉండి తీరాలి. నాలుగు మన విద్యార్థులు మన సొంత మేధా సంప్రదాయాలు, మన కావ్యాలు, ఇతిహాసాలు, ఆచరణాత్మక విజ్ఞానాలను విస్మరించకుండా చూడాలి. వ్యవసాయం, జౌళి ఉత్పత్తులు, వాస్తు కళ, వైద్యం మొదలైన రంగాలలో మన దేశంలో అపారంగా సంచితమై ఉన్న జ్ఞాన నిధులను వారు గుర్తించి తీరేలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. అంతిమంగా విద్య భారతీయీకరణ అనేది మన యువతరానికి భారత రాజ్యాంగ విలువలపై సమగ్ర అవగాహన కల్పించే విధంగా ఉండి తీరాలి. మన జాతీయోద్యమ మహోన్నత సైద్ధాంతిక సాఫల్యమే భారత రాజ్యాంగమన్న సత్యాన్ని వారికి బాగా ఎరుకపరచాలి.

# "పంచాంగ శ్రవణం"

కోయిల కూయనే కూసింది,శుభకృత్ రానే వచ్చింది.పిలక పంతులు పంచాంగం సర్దుకొని రచ్చబండమీద చేరాడు. పంచాంగ శ్రవణం మొదలు పెడుతూనే, 'వీడి శిగ తరగా 'శని' మహా రాజు గారికి రాజ్యాధికారము, నీరసాధి పత్యాలు వచ్చాయి. మన 'గురువు'గారు మహా మంత్రి గా కొనసాగుతారు. ఈ సంవత్సరం ఢోకా లేదు. మన 'బుధా' చార్యులు సేనాధిపతిగారే! మేఘాధిపతి కూడా! వర్షాలు ఆయన చేతిలోనే ఇరుక్కున్నాయి. మన పంటల కధిపతి 'రవి' గారు. వీరికీ 'బుధా' చార్యుల వారికీ సఖ్యత లేకపోవటంవల్ల అకాల వర్షాలు గోచరిస్తున్నాయి. గోధుమ, వరి ధాన్యాల కధిపతి 'శుక్రా'చార్యుల వారు. "రసా" ధిపతులు 'కుజుడు' కావటం వల్ల "మధురసం" ఏరులై పారుతుంది. జనం నీ'రసం' పాలవుతారు. మత వాద రాజ్యముల మధ్య సిగపట్లు జరుగును. దేశంలో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల



మధ్య సఖ్యత తగ్గి నిరంతర ఘర్షణ వాతావరణం కొనసాగుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకాలు మందకొడిగానే సాగుతాయి. రాబోయేది ఎన్నికల భారతం కాబట్టి రాజకీయ నిర్ణయాల విషయంలో ఆచితూచి అడుగులు పడతాయి. దక్షిణాది రాష్ట్రాలు పప్పు బెల్లాల పథకాలకు చేసిన అప్పులు హనుమద్వాలం లా పెరిగి పెద్దవుతాయి. కొద్దిమంది కేంద్ర ప్రభుత్వ అడుగు జాడలలో నడిచే జాతకుల ఆదాయం 10, వ్యయం 0 గా ఉంటుంది. తక్కినవారందరికి ఆదాయం 2 , వ్యయం 8 గా ఉండేటట్టు గోచరిస్తుంది. అధిక ఆదాయం పొందేవారు బ్యాంకులకు టోకరా ఇచ్చి విదేశాలకు పారిపోయే సూచనలు కనపడుతున్నాయి. సామాన్యులు బాంకుల్లో డబ్బు,నగలు కుదువ పెట్టటం అంత శ్రేయస్కరం కాదు. అగ్రరాజ్యాల మధ్య వివాదం యుద్ధంగా మారిన నేపథ్యంలో ప్రపంచ యుద్ధంగా మారక పోవచ్చు గానీ, అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోలు , డీజల్ ధరలు ఆకాశ దిశగా నిరంతరాయంగా ఎగబాకుతుంటాయి. ట్రాన్స్ పోర్టేషన్ పై దాని ప్రభావంవల్ల అన్ని నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు పగలే చుక్కలు చూపేలా చేస్తాయి. యుద్ధ ప్రభావం షేర్ల వ్యాపారం పై పడటం వల్ల, మదుపరులు వారి పెట్టుబడులు బంగారం వైపు మరల్చటం వల్ల, వెండి బంగారు ధరలు రోజు రోజుకి పై పైకి పాకి స్వర్ణం సామాన్యులకు గగన కుసుమం అవుతుంది. దేశమంతా పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల ఉష్ణోగ్రతలు బాగా పెరిగి కూలర్లు, ఏ సి ల రేట్లు విపరీతంగా పెరుగే అవకాశాలు కనపడుతున్నాయి. వేడి గాలులు అధికం కావటం వల్ల పండ్లతోటల రైతులు, అధిక వర్షాల వల్ల పల్లపు వ్యవసాయపు పంటలు బాగా దెబ్బతింటాయి. రైతులకు గడ్డుకాలమనే చెప్పాలి. వేసవి చివరిలో, వర్షాకాల ప్రారంభంలో కరోనా మహమ్మారి విజృంభించే అవకాశాలు ఉన్నాయి. టీకాలు వేసుకొన్నవారికి కొంత ఉపశమనమే. అయినా మూతి గుడ్డలు, శానిటైజర్ల ను వాడి ఎవరికి వారు ప్రాణాలు కాపాడుకోవాలి. అందరూ బాగుండాలి, వారిలో నేనూ ఉండాలి అని ఆశించండి. అంతకంటే చేయగలిగింది కూడా ఏమీ లేదు. శుభం భూయాత్...

బంగారు వి బి ఆచార్యులు
9849579569

# పెరిగిన ధరల పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 01,ప్రజాపాలన: పెరిగిన ధరల పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమలకు పిసిసి రథసారధి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు సామాన్యులపై ఆర్థిక భారం మోపడాన్ని ఆక్షేపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల లో శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ-ప్రేమ్ సాగర్ రావు సారధ్యంలో . తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐబీ చౌరస్తాలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ గ్యాస్ సిలిండర్ కు పూలదండ వేసి కేంద్ర ప్రభుత్వంపై నిరసన వెలిబుచ్చారు.విద్యుత్ శాఖ యస్.ఇ. కి వినతి పత్రం:లిరాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ హైటెక్ సిటీ లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆరోపించారు. డీజిల్ ,పెట్రోల్ ,వంట గ్యాస్ ధరలు రోజురోజుకు పైకి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర , రాష్ట్రప్రభుత్వాలు ధరలను నియంత్రించడంలో విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం అన్యాయమని అన్నారు. వేసవిలో విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుందని ఇదే తరుణంలో విద్యుత్ చార్జీలు పెంచడంతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు.లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,నస్పూర్ పట్టణ అధ్యక్షులు బండారి సుధాకర్, మహిళ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి తిరుపతి, నస్పూర్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మజీద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ రామగిరి బానేష్, జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంపత్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ బుపతి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అంగిడి రాజేష్ , లక్షెట్టిపెట్ జెడ్పీటీసీ ముత్తే సత్తయ్య, ఎంపీపీ అన్నం మంగ - చిన్నాన్న, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పింగిలి రమేష్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చింత అశోక్, హాజిపూర్ మండల అధ్యక్షులు తోట రవి,మహిళ పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేర్ పవన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రేగుంట రమేష్, పూర్ణ చందర్ రావు,నస్పూర్ మహిళ అధ్యక్షురాలు అడేపు శ్యామల ,రొడ్డ శారద,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు మల్లేష్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు,జడ్పీటిసిలు, ఎంపిటిసి లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని కాసిపేట మండలం సోనాపూర్ గ్రామపంచాయతీలో 10 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సి సి రోడ్డు పనులకు శుక్రవారం నాడు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక, ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రతి పల్లె, పల్లెలో సిసి రోడ్లను నిర్మించాలని తల పెట్టిన ఆలోచన లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే కాసిపేట మండలం సోనాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల ఐటీడీఏ నిధులతో సి సి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య , ఎంపీపీ లక్ష్మి , వైస్ ఎంపీపీ విక్రమ్ , సర్పంచ్ సుషీల-తిరుపతి , మార్కెట్ కమిటి డైరెక్టర్ మంజుల రెడ్డి , మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాసా నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## గూదే అంజయ్య కుటుంబానికి 5000 అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 ప్రజాపాలన ప్రతినిధి :ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంగల్ పల్లి పటేల్ గూడ సంఘం యొక్క సంఘసభ్యులు గూదే అంజయ్యా ఆదిభట్ల గ్రామము మరణించటం జరిగింది . సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి మహేందర్ రెడ్డి పరామర్శించి, సంఘం తరుపున,ఆ యొక్క కుటుంబానికి సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి మహేందర్ రెడ్డి మరియు సంఘ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం , పల్లె శ్రీకాంత్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం రూ. 5000/- (ఐదు వేల రూపాయలు)అంద చేయటం జరిగింది.

## తల్లాడలో చలివేంద్రం ప్రారంభం..



తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోకి వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఎల్ పిఓ ప్రభాకర్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. రవీందర్ రెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఈఓ జినుగు సీతారాములు,విడి సి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, వార్డ్ నెంబర్ సభ్యులు గొడుగు నూరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది యాలాద్రి, చాందు, మురళి, అబ్దుల్ మాలిక్, కృష్ణ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బాబు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లను బాగు చేయించిన వార్డు కౌన్సిలర్, జే ఏ సి సభ్యులు



బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మునిసిపల్ పరిధిలోని ఒకటవ వార్డు కన్నాల బస్తి, మధునన్న నగర్ లో శుక్రవారం నాడు 2 బోర్లను ను మరమ్మతులు చేపించి నీటి సౌకర్యం కల్పించిన వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత బానేశ్, మరియు జే ఏ సి సభ్యులు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత బానేష్ మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా మధునన్న నగర్ లోను, కన్నాల బస్తీలో ను బోర్లు పని చేయక ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్న విషయాన్ని తన దృష్టికి తీసుకురాగా, మున్సిపల్ అధికారులకు తెలపడంతో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం నాడు వచ్చి పైపులను మార్చి నీటి సౌకర్యం కల్పించినందుకు మున్సిపల్ సిబ్బందికి అధికారులకు, బోరు రిపేర్ కు సహకరించిన వార్డు జేఏసీ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.నీటి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండాకాలంలో బోరు రిపేరు చేయించి నీటి సౌకర్యం కల్పించినందుకు, మధునన్న నగర్, కన్నాల బస్తి, ప్రజలు, ఓద్ది లక్ష్మయ్య, రత్నం ఆనంద్,లు కౌన్సిలర్ సంగీత బానేష్ కు , జేఏసీ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు సిబ్బందికి, వారు కృతజ్ఞతలు తెలిపారు. కన్నాలబస్తి ఒకటో వార్డు లో చెడిపోయిన బోర్ వెల్స్ ను ఈరోజు మున్సిపల్ సిబ్బంది మరమ్మతులు చేపిస్తూ సరిపడా సిబ్బంది లేనందున ఒకటో వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ గారు మరియు వార్డు జేఏసీ నాయకులు వార్డు ప్రజలు.

## పోషణ పక్ష అభియాన్ పక్వాడ కార్యక్రమాలు సీమంతాలు..



తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ స్థానిక వ్యవసాయ వరవతి సంఘం కార్యాలయ ఆవరణలో 101 రకాల పౌష్టికాహార ఆకు కూరలు, పండ్లు, పోషణ వస్తువులు సాధారణంగా గృహములో లభించే పిండి వంటలు తక్కువ ఖర్చుతో ఎక్కువ అభివృద్ధి లభించే తాజా ఆహార పదార్థాలు స్వయంగా తయారు చేసి,పలు రకాల చిత్రాలు బియ్యం పువ్వులతో ఆవరణలో చిత్రాలు ప్రదర్శించి , పలు రకాల మందులు గర్భిణి బాలింతలకు అందించి, తగిన సలహాలు, సూచనలు తెలియ జేసీన ప్రాజెక్టు అధికారిణి,పలు రకాల వస్తువులు ప్రదర్శించి అవగాహన సదస్సులు నిర్వహించిన ఐసీడీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు. పాల్గొన్న పలువురూ వక్తలు పలు ఆరోగ్యమైన అంశాల పై తగిన సలహాల చూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారిణి సంధ్యా రాణి, సీడీపీవో కృష్ణ కుమారీ, ట్రైనర్ హిమ బిందు, సొసైటీ చైర్మన్ రెడ్డేమ్ వీరా మోహన్ రెడ్డి, ఎంపీడీఓ భీమి రెడ్డిరవీంద్రా రెడ్డి, ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, తెరాస నాయకులు దాసురవు, ఎంపిటీసీ దగ్గుల రఘు పతి రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖా ఏఈ అశోక్, రత్తమ్మ, మేహురుణ్ణిశ బేగం, సూపర్ వైజర్స్ సత్య వతి, విజయ లక్ష్మీ, లక్ష్మీ కాంతమ్మ, మహా లక్ష్మీ, పోషణ అభియాన్ సిబ్బంది, రాకేష్, హరీష్, ఎన్ జీవో ఇశ్నపల్లి శ్రీనివాస్, సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యం

**టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు**





వికారాబాద్ బ్యూరో 0 1 ఏప్రిల్ ప్రజాపాలన : అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తున్నామని టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పి నంద్యాల కోటిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగానే శుక్రవారం టాస్క్ ఫోర్స్ అధికారులు పలు చోట్ల దాడులు నిర్వహించారు. శుక్రవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంత్వార్ గ్రామములో డిసిఎం వాహనములో ఉన్న 32 క్వింటాల్ పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకొని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది. ఇట్టి వారిపై పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేసిన వారిపైన కటినా చర్యలు తీసుకోవాలి

**మండల సైనికి దళ్ అధ్యక్షుడు ముగాల వెంకటేష్**



జన్నారం రూరల్, ఏప్రిల్ 01, ప్రజాపాలన: జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం ఇర్కచెడు గ్రామంలో దళితులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం గ్రామంలో పెట్టవద్దని కొందరు దళితేతరులు నిప్పంటించడం దారుణమని జన్నారం మండల సమత సైనిక్ దళ్ అధ్యక్షుడు ముగాల వెంకటేష్ అన్నారు, స్థానిక సమావేశంలో శుక్రవారం మధ్యాహ్నం మాట్లాడుతూ ఈ సంఘటనలో కేటిదోడ్డి మండలం యస్ఐ కి కూడా మంటలంటుకొని గాయాలవడం దురదృష్టాకరమని తెలిపారు.అంబేద్కర్ ఒక కులానికి, మతానికి చెందిన వాడు కాదని ఆయన అన్ని కులాలకు న్యాయం చేశాడని కొనియాడారు.ఆయన విగ్రహం ను దగ్ధం చేయగలరేమో కానీ ఆయన భావజాలాన్ని ఏం చేయలేరని అన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అయన కోరారు, ఈ నెల 5వ తేదీనాడు సమత సైనిక్ దళ్ ఏర్పాటు చేయబోతున్న దానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేయాలగలరని అయన కోరారు.

## పల్లె ప్రకృతి వనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా కాపాడుకోవాలి: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వం ఎన్నో లక్షల ఖర్చు చేసి ఏర్పాటు చేస్తున్న పల్లె ప్రకృతి వరాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా కాపాడుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.శుక్రవారం నాడు బెల్లంపల్లి నియోజకవర్గం లోని కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీలోని పల్లెప్రకృతివనాన్ని శుక్రవారం నాడు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదకరంగా, ప్రజలు సేదతీరేందుకు ఉపయోగపడాలని,వాటిని కాపాడుకునే బాధ్యత గ్రామ ప్రజలదేనని ఆయన అన్నారు. కాపాడుకోలేక పోతే లక్షలాది రూపాయలు వృధా ఖర్చు అవుతుందని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో, పాటు స్థానిక క ప్రజలు కూడా సహకరిస్తేనే ఇలాంటి కార్యక్రమాలు సక్సెస్ అవుతాయని, ప్రజల సహకారం లేనిదే ఏది సక్సెస్ కాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రయ్య, వైస్ ఎంపీపీ విక్రమ్ , ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాసా నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# భూ సర్వేను నిలిపి వేయండి

**ఎమ్మెల్యే కు పిర్యాదు చేసిన బూదా ఖుర్దు గ్రామ రైతులు**




బెల్లంపల్లి , ఏప్రిల్ 1, ప్రజా పాలన ప్రతినిది :రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 68 లో చేస్తున్న భూ సర్వేను నిలిపి వేసి తమ భూములను తిరిగి ఇప్పించాలని బెల్లంపల్లి మండలం బుదా ఖుర్ధా గ్రామ రైతులు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ, గత వంద సంవత్సరాల క్రితం నుండి మా తాతల, తండ్రుల నుండి వారసత్వంగా, సేద్యం చేసుకుంటూ జీవిస్తున్న భూముల్లో, ఆకస్మాత్తుగా రెవెన్యూ సిబ్బంది సర్వే చేస్తున్నారని, దానితో ప్రభుత్వమ్, మా భూములను తీసుకుంటుందేమోననే భయంతో వారసత్వంగా, సేద్యం చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్న మా భూములను మాకే ఉండేలాగా అధికారులతో మాట్లాడి ,సర్వే నిలిపివేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకుని సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని, మీ భూములు మీకే ఉండేలాగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ, బత్తుల రవి, ఎంబడి సురేష్, తోంగల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు: అడ్వకేట్ ఏం కృష్ణంరాజు...



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 01: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో %ఖుతీయిఖుజూబతీ% గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ప్రత్యేక శిబిరానికి (నాల్గవ రోజు) ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్థానిక అడ్వకేట్ ఏం కృష్ణం రాజు గారు మాట్లాడుతూ. మనిషిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకుపోయేది ఒక విద్య మాత్రమే. కాబట్టి ప్రతి ఒక్కరు విద్య యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని. ఆ విధంగా ఎన్ ఎస్ ఎస్ విద్యా వాలంటీర్లు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా నేటి తరం స్త్రీలు అనేక రంగాల్లో తన ఉనికిని కాపాడుతున్నారు. కాబట్టి విద్యార్థులు విద్యార్థినులు వారిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థితిలో కి రావాలని కోరుకుంటున్న అని సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ .రెడ్డి శ్రీనివాస్ గారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పీలారం గ్రామంలో మొక్కలకు నీరందిస్తున్న ఎంపిడిఓ సత్తయ్య



వికారాబాద్ బ్యూరో 0 1 ఏప్రిల్ ప్రజాపాలన : నాటిన ప్రతి మొక్కను బ్రతికించేందుకు అహర్నిశలు కృషి చేయాలని వికారాబాద్ ఎంపీడీవో మల్ల సత్తయ్య జిపి సిబ్బందికి సూచించారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొంపల్లి భారతమ్మ భర్త కొంపల్లి నర్సిములు సమక్షంలో మొక్కలకు నీళ్ళు పట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ముదురుతున్నందున ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ సిబ్బందిదేనని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని ఆదేశించారు. రోడ్డుకిరువైపుల అవెన్యూ ప్లాంటేషన్ చేసిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలని సూచించారు. రాబోవు వర్షాకాలానికి నర్సరీలో మొక్కలు అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని స్పష్టం చేశారు. అనునిత్యం మొక్కలకు నీరు అందిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించారు.

# చలివేంద్రం ఏర్పాటు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 01:వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉన్న స్థలంలో కీర్తిశేషులు మాజీ పాత్రికేయులు సయ్యద్ షాబాజ్ పాషా అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సీనియర్ పాత్రికేయులు సయ్యద్ షాహ బాజ్ పాషా సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే వారని, ప్రస్తుతం తమ మధ్యలో తను లేకున్నా, అనేక మంది గుండెల్లో స్థానం సంపాదించుకుని , లోకం విడిచి వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులతో వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి, అనేక మంది దాహార్తిని తీర్చే వారని కొనియాడారు. తన ఆశయాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్న అని కుటుంబ సభ్యులు ,మిత్రులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకుల తో పాటు మీడియా మిత్రులు స్నేహితులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని కాలబెట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఎం సి పి ఐ యు జిల్లాకార్యదర్శి సబ్బనికృష్ణ**




బెల్లంపల్లి ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి: రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చివేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మంచిర్యాల జిల్లా ఎం సి పి ఐ యు కార్యదర్శి, సబ్బని కృష్ణ, డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బెల్లంపల్లి లోని కాంటాక్ట్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఆయన మాట్లాడారు, నిన్న జోగులాంబ గద్వాలజిల్లా, కేటిదొడ్డి మండలం ఇరికిచేడు గ్రామంలో ,కొంతమంది దుండగులు అరాచకవాదులు, దళిత ద్రోహులు, అంబేద్కర్ విగ్రహాన్ని దగ్ధం చేయడం,విచక్షణా రహితంగా గొడవలు చేయడం,విగ్రహాన్ని పెట్టకుండా అడ్డుకోవడం, దళితుల ఆత్మగౌరవాన్ని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవమాన పరచడం,కించపరచడం మనువాదాన్ని, అమలు చేస్తూ ప్రోత్సాహించడమే అవుతుందని ఆయన అన్నారు.దళితులు అన్ని రంగాలలో రాణిస్తున్న, ఇలాంటి అవమానాలు,అకృత్యాలు, అన్యాయాలు నేటికి తప్పడం లేదని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపణలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా,దోషులను కఠినంగా శిక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సబ్బని రాజేంద్రప్రసాద్, ఆరెపల్లి రమేష్,బర్ల స్రవంతి, అంబాల రాజన్న,ఆకాష్,కొందికొప్పుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## "శుభకృత్' అంతా శుభమే జరగాలి'

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా అనుబంధ వృత్తులు బలపడి తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందన్నారు. వ్యవసాయం బాగుంటేనే సర్వ జనులు సంతోషంగా ఉంటారనే సూక్తిని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్నదన్నారు. కరోనా వంటి కష్టకాలంలోనూ తెలంగాణ వ్యవసాయ రంగం దేశ జిడిపికి దోహదపడడంలో ముందున్నదన్నారు. తెలంగాణ ఉత్పత్తి సేవా రంగాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవ్వడంలో.. వ్యవసాయ రంగం పరోక్ష పాత్రను పోశిస్తున్నదని సీఎం కేసీఆర్ అన్నారు. అనతి కాలంలోనే అన్ని రంగాలను పటిష్టపరుచుకున్నామనీ, 'శుభకృత్ నామ సంవత్సరంలో తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి సాధించనుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబు గౌండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## మైనారిటీ గురుకుల పాఠశాలలో దరఖాస్తులు ఆహ్వానం

**మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫకీరా రాత్లావత్**



వికారాబాద్ బ్యూరో 01 ఏప్రిల్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో 2022-23 విద్యా వంవత్సరానికి 5 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశము కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, ప్రిన్సిపాల్ పకీరా రాట్లవత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతి కొసం మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థాపించడం జరిగిందని, తమ పిల్లలు ఉజ్వల భవిష్యత్తు కొసం వికారాబాద్ జిల్లాలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని అయన కోరారు. 5వ తరగతిలో ప్రవేశము కొరకు విద్యార్థులు 4 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు 10 వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ %దీఅ్యా.జ%. లో ప్రవేశము కొరకు మైనారిటీ ముస్లింలకు -26, క్రిస్టియన్లకు - 2, జైన్, బుద్ద, పార్సి, సిక్కులకు - 2, నాన్ - మైనారిటీలకు %ూజ -02, ూ% -02, బీసీ -05, ఓసి -01రిజర్వేషన్ కాగా, ఎంపీసీ లో ప్రవేశము కొరకు మైనారిటీ ముస్లింలకు - 26, క్రిస్టియన్ - 02, జైన్, బుద్ద, ఫార్సీ, సిక్కులకు - 02 నాన్ - మైనారిటీలకు యస్సి - 02, యస్టీ - 02, బీసీ - 05, ఓసీ -01 రిజర్వేషన్ కలవని అయన ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ప్రవేశము కొరకు దగ్గరలోని మీ-సేవా కేంద్రాన్ని సందర్శించి %ఔఔఔ.ఎతీవఱర్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.ఱఅ% వెబ్-సైట్ ద్వారా ఈనెల 10 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక బాలుర -1 పాఠశాల, జూనియర్ కళాశాల నుండి ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఆన్-లైన్ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయబడునని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మే, 11 న నిర్వహించబడునని, విద్యార్ధి తండ్రి వార్షిక ఆదాయం 1.5 లక్షలు (గ్రామీణ) 02 లక్షలు (పట్టణ) ఉండాలన్నారు. ఇతర వివరాములకు వికారాబాద్ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల బాలుర -1 కు సంప్రదించలన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి దన్యవాదాలు తెలిపిన ప్రముఖ ఎన్ఆర్ఐ బిజెపి యువనేత బీపీ నాయక్



బోనకల్, ఏప్రిల్ 1 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్ బిల్లుపై నెలకొన్న సందిగ్ధతపై కేంద్రం తరుపున ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ట్విట్టర్ ద్వారా బీజేపీ యువనేత ఎన్ఆర్ఐ బిపి నాయక్ విన్నవించారు. స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయంపై కోరిన వెంటనే గిరిజన రిజర్వేషన్ బిల్లుపై రాష్ట్రంలో ఏర్పడ్డ సందిగ్ధతపై స్పందించి మీడియా సమావేశంలో కేంద్రం తరుపున ఒక స్పష్టత ఇచ్చి, నేను బాధ్యత వహిస్తా అని భరోసా ఇచ్చినారు. బిపి నాయక్ యావత్ ఆదివాసీ, గిరిజన సమాజం నుండీ ప్రత్యేక దన్యవాదాలు తెలిపినారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ లు రాష్ట్ర పరిదిలో ఉన్న అంశం అని, అనుకుంటే ఒక్క జి ఓ తో రాష్ట్రంలో అమలు చేయొచ్చని, సీఎం కేసీఆర్ కి చిత్తశుద్ధి ఉంటే మైనారిటీ బిల్లు తో కాకుండా ఎస్టీల ప్రత్యేక రిజర్వేషన్ పెంపు జీఓను తీసుకురమ్మని చెప్పారు. అప్పుడు కేంద్రం అడ్డుకుంటే నన్ను అడగండి, నేను బాధ్యత వహిస్తా అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకునే హక్కు ఆయా రాష్ట్రాలకు ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎస్ టి ల జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలుకు 50 % సీలింగ్ కూడ వర్తించదని, కే సీ ఆర్ కావాలని గిరిజన ఆదివాసులను 8 సంవత్సరాలుగా మోసం చేస్తూన్నారని, తన తప్పును కేంద్రంపై వేస్తున్నారన్నారని,చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడూ ప్రత్యేక జీ ఓ ఇస్తే కేంద్రం నుండి నేను బాధ్యత వహిస్తానని కిషన్ రెడ్డి అన్నారు. ఆదివాసీ గిరిజన సమాజం కే సి ఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన



రాయికల్, ఏప్రిల్ 01 (ప్రజా పాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పి కనీసం తొమ్మిది గంటలైనా నిరంతరాయంగా విద్యుత్తు అందించకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తు , రైతులు వేసుకు న్నటువంటి పంట ఆరిపోతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతులను నట్టేట ముంచుతున్నది. రైతులు పండించిన ప్రతి గింజను ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేస్తూ కరెంటు కోతల విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే కోతలు లేని కరెంటును రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు రాయికల్ పట్టణ కేంద్రం లో బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి ,అనంతరం రాయికల్ తహసిల్దార్ కు దిలీప్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అన్న వేణు ,పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి ,కిసాన్ మోర్చా నాయకులు లక్ష్మీనారాయణ ,దళిత మోర్చా అధ్యక్షుడు బన్నసంజీవ్ ,లక్ష్మి నారాయణ ,కుంభ జి రవి ,రామకృష్ణ ,శ్రీకాంత్ గంగారెడ్డి , నాయకులు కార్యకర్తలు లు పాల్గొన్నారు .

## 1235 జీవో ప్రకారం కాలనీలకు స్మశాన వాటికలు మంజూరు చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 ప్రజాపాలన ప్రతినిధి : శుక్రవారంరోజు .తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం పార్టీ కార్యాలయం ఆఫీస్ లో... కెవిపిఎస్ జిల్లా నాయకులు ఇల్లూరి భాస్కర్ అధ్యక్షతన... రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి .సామెల్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ... తుర్కయంజాల్ కమ్మగూడ పరిధిలో ఎన్ని గ్రామాలు కాలనీలు ఉన్నాయో వాటిని దృష్టిలో పెట్టుకొని... 1235... జీవో ప్రకారం అన్ని కాలనీలకు స్మశాన వాటికలు మంజూరు చేయాలని లేనియెడల ప్రభుత్వ ఆఫీసులో ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని మంజూరు చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు... ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి దళిత సంఘాల నాయకులు... డి కిషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు... అంబేద్కర్ సంఘం పారంద స్వామి... రాష్ట్ర ఉపాధ్యక్షులు.. ఎర్ర రవీందర్... దళిత హక్కుల సంఘం. రాష్ట్ర కమిటీ సభ్యులు... బి మహేష్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ నాయకులు కే కుమార్ కెవిపిఎస్ నాయకులు మాలాద్రి కెవిపిఎస్ , ఇస్లావత్ శ్రీను నాయక్ గిరిజన సంఘం నాయకులు అజయ్ ఇందిరమ్మ కాలనీ బిసి సంఘ నాయకులు గుండె శివకుమార్ అబ్దుల్లాపూర్మెట్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం స్టాలిన్ ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోజన్ ఉత్పత్తి రంగంలోకి మేఘా గ్రూప్..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే హైడ్రోకార్బన్స్ రంగంలో అన్ని విభాగల్లోనూ విస్తరించిన మేఘా గ్రూపు ఈ కొత్త ఇంధన రంగంలో ప్రవేశించడం ద్వారా విశ్వవ్యాప్తంగా తన సత్తాను చాటుకుంది. ఇటలీలోని పియుచెంజాలో జరిగిన డ్రిల్‌మెక్ బోర్డు సమావేశంలో హైడ్రోజన్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. హైడ్రోజన్ ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ఐన ఎలక్ట్రోలైసిస్, పైరోలైసిస్‌లను వినియోగించడంతో పాటు కార్బన్ క్యాప్చర్, స్టోరేజి వ్యవస్థ డిజైన్, నిర్మాణాలను, జియో థర్మల్ ఎనర్జీ ఉత్పత్తిని డ్రిల్ మెక్ చేపట్టనుంది. అందులో భాగంగా ఇడ్రోజెన అనే స్టార్ట్‌అప్ కంపెనీని డ్రిల్‌మెక్ ప్రారంభించింది. ఈ కంపెనీ అత్యంత స్వచ్ఛమైన హైడ్రోజన్ ఉత్పత్తి కోసం పైరోలిటిక్ కన్వర్టర్‌ను అభివృద్ధి పరిచి తయారు చేస్తుంది. ప్రాసెస్ ఇంజినీరింగ్‌లో 30 ఏండ్లకు పైగా అనుభం ఉన్న ఇడ్రోజెన ఇంజినీర్లు కన్వర్టర్‌ను డిజైన్ చేశారు. ఎలాంటి కాలుష్య కారకాలను వినియోగించకుండానే పైరాలిసిస్ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్‌ను ఈ కన్వర్టర్ ఉత్పత్తి చేస్తుంది. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ, అందరికీ అందుబాటులో ఇంధనం తదితర లక్ష్యాలతో జరుగుతున్న ఇంధనరంగ పరివర్తనలో భాగంగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. .

## గోసంగి కుల సంక్షేమ సంగం ఎన్నిక



బీరుపూర్, ఏప్రిల్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ గ్రామ గోసంగి కుల సంక్షేమ సంగం అధ్యక్షుడు కలమడుగు సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు రాయికంటి నారాయణ కోశాధికారి బరుకుంట్ల దుబ్బయ్య కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎన్నికకు సహకరించించిన ప్రతీ ఒక్కరికి సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ వినోద



కొడిమ్యాల, ఏప్రిల్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల గ్రామంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో వేసవి కాలంలో ప్రయాణికుల మరియు గ్రామ ప్రజల దాహార్తి ని తీర్చుట కొరకు శుక్రవారం చలివేంద్రం ను జగిత్యాల అడిషనల్ కలెక్టర్ వినోద మరియు డిపిఓ హరికిషన్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం కొడిమ్యాల గ్రామ పంచాయితీ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏలేటి.మమత-నర్సింహారెడ్డి , ఎంపిడిఓ పద్మజ, ఎంపిఓ గంగాధర్ ,ఈఓ మహేష్ ,మరియు వార్డు సభ్యులు శ్వేత ,రాధ, ప్రసాద్ మరియు ,ప్రజలు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం



రాయికల్ ,ఏప్రిల్ 01( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలంలో పని చేస్తున్నా ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఉద్యోగాలలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని తెలుపుతూ రాయికల్ ఎం.పి.డి.ఓ .గంగుల సంతోష్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మహమ్మద్ నసీర్ ,మల్లేష్ తిరుపతి ,లక్ష్మణ్ ,మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలపై కాంగ్రెస్ పార్టీ వంటవార్పు ధర్నా రాస్తారోకోలు

జగిత్యాల, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి నివాసం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జెండాలు పట్టి సిలెండర్లు భుజంపై ఎత్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నినాదాలు చేశారు. అనంతరం తహశీల్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో చేపట్టి గ్యాస్ పెట్రోల్ డీజిల్ పెరిగిన ధరలపై కట్టెల పొయ్యి వెలిగించి రోడ్డుమీద వంటలు చేసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారం మోపి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రధానమంత్రి మోడీ సీఎం కేసీఆర్ పై ధ్వజమెత్తారు. నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి గిరి నాగభూషణం బండ శంకర్ నక్క జీవన్ కల్లెపల్లి దుర్గయ్య సిరాజోద్దీన్ కొత్త మోహన్ తాటిపర్తి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్ గుండ మధు రఘువీర్ పులి రాము బాస ప్రకాశ్ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డిపేట్ ఉన్నత పాఠశాలలో స్థలం పరిశీలన

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 01 ఏప్రిల్ ప్రజాపాలన : మన ఊరు - మన బడి కార్యక్రమం కింద ఎంపికైన శివారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేయవలసిన వివిధ పనుల అంచనాలను వెంటనే ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఆర్అండ్ బి ఏఇని శుక్రవారం ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన శివారెడ్డిపేట్ ఉన్నత పాఠశాల ఆవరణలో చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజూరు అయిన 5 అదనపు గదులను ప్రస్తుతం ఉన్న భవనంపై నిర్మించినట్లయితే తక్కువ ఖర్చుతో పూర్తి చేసుకోవచ్చని కలెక్టర్ ఎఇకి సూచించారు. ప్రహరి గోడ, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ తో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి తగు సూచనలు చేశారు. వివిధ పనులకు సంబంధించి అంచనాలను త్వరలో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో కలెక్టర్ పాఠశాల గదులను పరిశీలించి పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, ఆర్ అండ్ బి ఎఇ అంజయ్య, మండల విద్యాశాఖ అధికారి బాబు సింగ్, ప్రధాన ఉపాధ్యాయులు అనంత రెడ్డి, శైలజ , ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఉపాధి వేట

వేసవి సెలవుల్లో మా వాడ స్నేహితులు, సీనియర్లు బీడీలు చేయడానికి ఉపయోగించే తునికాకు కళ్ళాల మీద కళ్ళేదార్ వంటి పనులు చేయడానికి గ్రామాలకు వెళ్ళేవారు. కరీంనగర్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతాల్లో తునికాకు కళ్ళాల మీద సూపర్‌వైజర్లుగా పనిచేయడానికి కస్తూరి సత్తెయ్య, రాజనర్సు మేనమామ భోగరాములు, ధర్మయ్య, భోగ నారాయణ తదితరులు వెళ్ళేవారు.

1965-69 కాలంలో పోచంపాడు ప్రాజెక్టు కెనాల్ పనులు జగిత్యాల మీదుగా కొనసాగుతున్నాయి. పోచంపాడు తరువాత అతిపెద్ద క్యాంపు కార్యాలయం జగిత్యాల సమీపంలోని ధరూర్‌లో ఏర్పడింది. అది ధరూర్ క్యాంపుగా ప్రాచుర్యం పొంది జగిత్యాలలో కలిసిపోయింది. వందలాది మంది ఉద్యోగులు, ఇంజనీర్లు జీపుల్లో తిరిగే వాళ్లు. ఆఫీస్ భవనాలు, నివాస వసతి, క్వార్టర్లు వందలకొద్దీ కడుతున్నారు. మేన్ కెనాల్ పోచంపాడునుండి మేడిపల్లి, తాటిపల్లి మీదుగా తవ్వుతున్నారు. పాలమూరు లేబర్ వేలాది మంది జగిత్యాలకు కొత్తగా వచ్చి డేరాలు వేసుకొని పనిచేస్తున్నారు. జగిత్యాలలో ఇలా అకస్మాత్తుగా కొత్త జనాభా పెరుగుతూ వచ్చింది. అందులో మాకు ఉద్యోగాలు వస్తాయని భావించాము. కొంతమందిమి ఆఫీసుల చుట్టూ తిరిగాము. ఉద్యోగాలు వాల్లు ఇవ్వరని ఎక్కడో అపాయింట్‌చేసి ఇక్కడకు పంపిస్తారని అన్నారు. కాంట్రాక్టర్లు చేసే పనిమీద సూపర్‌వైజ్ చేయడానికి తాత్కాలిక ప్రాతిపదిక మీద టెంపరరీ మేస్త్రీ పనికి మాత్రమే తీసుకోవచ్చని అన్నారు. ఆ తరువాత ఆ ఉద్యోగాలను పర్మినెంట్ చేసే అవకాశం వుందన్నారు. అది కూడా దొరకలేదు. ఆర్.గంగాధర్, సురేందర్ తదితరులు కొద్దిమంది ఈ ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

శ్రీరాంసాగర్‌గా పేరుమార్చిన పోచంపాడు ప్రాజెక్టు మేన్ క్యాంప్‌ఆఫీస్ పోచంపాడు తర్వాత జగిత్యాలలో నెలకొల్పారు. జగిత్యాల కేంద్రంగా ధర్మపురి, పెద్దపెల్లి రామగుండం, మేన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ మొదలైన అన్ని పనులను ధరూర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్మాణం సాగేది. తద్వారా అనేక తాత్కాలిక, కొత్త ఉద్యోగాలు ఏర్పడుతూ వచ్చాయి. కొందరు క్లాస్‌మేట్స్, మిత్రులు తాత్కాలిక ఉద్యోగులుగా కుదురుకున్నారు.

మరోవైపు గోదారిఖనిలో అనేక కొత్త బొగ్గుబావుల త్రవ్వకం వేగం పుంజుకుంది. వేలాది మంది బొగ్గు బావులలో పని చేయడానికి వలస వెళ్ళారు. కొందరు చివరి క్షణంలో సహచరులు అక్కడే ఉద్యోగాలు సంపాదించుకున్నారు. కొత్తగా గోదారిఖని, రామగుండం గ్రామాలు పట్టణాలుగా పారిశ్రామిక వాడలలో రూపొందుతూ వచ్చాయి. నేను ఈ రెండింటిలో ప్రయత్నించలేదు.

జగిత్యాలలో ధరూర్ క్యాంపు వచ్చాక పాలమూరు లేబరుతో, కాంట్రాక్టర్లతో, ఇంజనీరింగు స్టాఫ్‌తో జగిత్యాలలో నగదు మారకం పెరిగింది. వ్యాపారాలు కొత్తగా వేగంగా అభివృద్ధి చెందనారంభించాయి. స్థానికులు కొందరు చిన్న కాంట్రాక్టర్లుగా ఎదగడం మొదలైంది. జగిత్యాల, గోదావరిఖని రూపురేఖలలో మార్పులు వచ్చాయి. బీడి పరిశ్రమతో నిజామాబాద్, మెట్‌పల్లి, ఆర్మూర్, కోరుట్ల, సిరిసిల్ల, జగిత్యాల ప్రాంత మహిళా కార్మికులకు ఉపాధి పెరిగింది. అప్పుడప్పుడే జగిత్యాల, మల్యాల, సిరిసిల్లలలో పవర్‌లూమ్స్ మొదలయ్యాయి.అదే 1965 కాలంలో గోదావరిఖని బొగ్గు బావుల్లో పెద్ద ఎత్తున కార్మికులను తీసుకుంటున్నారు. బొగ్గు బావుల్లో దిగి బొగ్గు తవ్వి తట్ట ఎత్తుకొని బయటకు రావాలని చెప్పేవారు. బాగా బరువు పని అని అంటుండే వాళ్లు. చదువుకున్న వాళ్ల కూడా బొగ్గు తట్టలు ఎత్తడం ఏమిటని అనిపించింది. క్లరికల్ ఉద్యోగాలు అందులో వున్నట్టు ఎవరూ చెప్పలేదు. కొందరు గోదావరిఖనిలో పనివెతుక్కుంటూ వెళ్ళారు.

నా క్లాస్‌మేట్ మోతె పోచయ్య 12వ తరగతి పాసయ్యాక బొంబాయి వెళ్లిపోయాడు. అక్కడ బిర్లాలకు సంబంధించిన సెంచరీ మిల్లులో చేరాడు. ఇంగ్లీషు కాస్త వచ్చిన వాళ్లని బిర్లాలు వాళ్ల ఇల్లల్లో అసిస్టెంట్‌లుగా తీసుకునే వాళ్లు. వారికి ప్రత్యేకంగా వైట్‌డ్రెస్, ఇస్త్రీ, ఇతర సౌకర్యాలు అదనంగా కల్పిస్తూ జీతం కూడా అదనంగా ఇచ్చేవాళ్లు. పోచయ్య తొమ్మిదేళ్లు బిర్లాల ఇంట్లో పనిచేశాడు. ఆ తరువాత తిరిగి సెంచరీ మిల్లులోకి మారాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## తొలగించే బడ్డీ కొట్ల చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డిఓ



మధిర ఏప్రిల్ 1 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారంం నాడు జిల్లా ఆర్డిఓ అధికారులు చైర్ పర్సన్ తో చర్చిస్తున్న ఆర్డీవో రవీందర్ నాథ్ బడ్డీ కొట్లు తొలగింపు వారం రోజులు వాయిదా వేసిన జిల్లా కలెక్టర్ వారం రోజుల్లో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఎంపిక చేయాలని పాలకవర్గానికి సూచించిన జిల్లా కలెక్టర్. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్పి స్థలాన్ని, టీవీఎం పాఠశాల స్థలాన్ని, బ్యాంకు మున్సిపాలిటీ మధ్య ఉన్న స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో రవీంద్రనాథ్ మున్సిపాలిటీ పక్కన ఉన్న వాటర్ ప్లాంట్ తీసేసి మున్సిపాలిటీ బ్యాంక్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బడ్డీ కొట్లు పెట్టుకునేందుకు గతంలోనే మున్సిపల్ అధికారులు పాలకవర్గం ప్రతిపాదనలు చేశారు దీనిని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ రాహుల్ ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిసింది.ఇక్కడ బడ్డీ కొట్లు పెట్టుటానికి బ్యాంక్ అధికారులు కూడా ఒప్పుకోవటం లేదని సమాచారం. టూ టౌన్ మరి వన్ టౌన్లో కలిపి మొత్తం నిజమైన చిరువ్యాపారులు 190 మంది ఉన్నట్లుగా అధికారులు నిర్ధారించారు టివిఎం స్కూల్, కోర్టు, ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఉన్న చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్డుకి పది అడుగులు వెనక్కి జరిగి స్వచ్ఛందంగా పది అడుగుల స్థలంలో రేకుల షెడ్డుతో షాపు నిర్మించుకుంటే వారికి నామినల్ అద్దెతో 20 ఏళ్లపాటు అద్దెకిస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేస్తున్న అధికారులు. గతంలో జిల్లా జడ్జి లక్ష్మణ్ మధిర పర్యటనకు వచ్చినప్పుడు కోర్టు ముందు ఉన్న బడ్డీ కొట్టు తొలగించాలని అప్పటి కమిషనర్ దేవేందర్ కు సూచనలు చేశారు. టూ టౌన్ ప్రాంతంలో ఎన్ఎస్పీ స్థలంలో రోడ్డు నుండి కూడా పది అడుగులు వెనక్కి జరిపి దుకాణాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో సమీకృత మార్కెట్ నిర్మించేందుకు అధికారులు నిర్ణయం తీసుకుంటే ఇక్కడ బడ్డీకొట్టు పెట్టుకునే అవకాశం ఉండదు.

## జిల్లా కలెక్టర్ తో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సమావేశం



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపల్ పాలకవర్గం తో కలసి చిరు వ్యాపారుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించిన జడ్పీ చైర్మన్ కమల్ రాజు. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారిని ఆదుకోవాలి. చిరు వ్యాపారులు కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం. మధిర చిరు వ్యాపారులకు బాసటగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నిలుస్తున్నారు. ప్రస్తుతం మధిర లో నెలకొన్న చిరు వ్యాపారుల సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆయన గురువారం నాడు మధిర మున్సిపల్ పాలకవర్గం తో కలసి ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మధిర పట్టణంలో ఎన్నో కుటుంబాల వారు చిరు వ్యాపారాల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పలు రకాల చిన్న చిన్న వ్యాపారాలను నడుపుతూ మధిర ప్రజలకు సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు ప్రస్తుతం వారి బడ్డీ షాప్స్ తొలిగింపు నిర్ణయం తో వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఎంతో కాలంగా వారు వారి వ్యాపారాల పై ఆధారపడి ఉన్నారని వారికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. మధిర లో చిరు వ్యాపారులకు వారి జీవన భృతి కోల్పోకుండా వారికి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పూర్తిగా అండగా నిలవాలని కోరారు. కలెక్టర్ గారు కూడా అందుకు సానుకూలంగా స్పందించి తప్పకుండా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మధిర లో మొట్టమొదటి సారిగా పాంక్రియాస్ సర్జరీ విజయవంతం చేసిన కే వి ఆర్ హాస్పిటల్ వైద్యులు డా.కోట రాంబాబు



మధిర ఏప్రిల్ 1ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు అత్యాధునిక మరియు ఎన్నో పెద్ద ఆపరేషన్ లు జరిగే కే వి ఆర్ హాస్పిటల్ నందు మరొక కలికితురాయి వచ్చి చేరింది. పెనుగంచిప్రోలు ప్రోలు గ్రామానికి చెందిన ఒక స్త్రీ కొన్ని సంవత్సరాలనుండి పాంక్రియాటైటిస్ వచ్చి పాంక్రీయాస్ కుళ్ళిపోయి విపరీతమయిన కడుపునొప్పితో బాధపడుతూ వున్నారు. వారు కే వి ఆర్ హాస్పిటల్ గురించి తెలుసుకొని వచ్చి డా. రాంబాబు ని కన్సల్ట్ చేయగా పొట్టకు CECT scan చేయించి వున్న జబ్బును వారికి వివరించి ఆపరేషన్ చేయాలి అని తెలిపారు. జీర్ణాశయము కట్ చేసి జీర్ణాశయం లోపలినుండి పాంక్రీయాస్ కూ ఏర్పడిన చీము మరియు ఇన్ఫెక్షన్ ని జీర్ణా శయము ద్వారా తొలగించి దాన్ని జీర్ణా శయము లోకి కుట్టివేయడం ద్వారా తిరిగి భవిష్యత్తులో మళ్ళీ ప్రాబ్లెమ్ రాకుండా శస్త్రచికిత్స నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ నిర్వహించుటలో డా.కోట రాంబాబు %మీ% డా. హర్ష %వీజు% మరియు కే వి ఆర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినందుకు పేషెంట్ బంధువులు %ణతీ% రాంబాబు ని మరియు వైద్య సిబ్బందిని అభినందించారు. తమకు ఎంతో ఖర్చు అయి దూరప్రాంతాలలో మాత్రమే జరిగే ఇలాంటి పెద్ద ఆపరేషన్ ను వారికీ తక్కువ ఖర్చుతో చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. డా. రాంబాబు గారు మాట్లాడుతూ ఇటువంటి జబ్బులు ఎక్కువగా దీర్ఘకాలంగా ఆల్కహాల్ త్రాగే వాళ్లలో వస్తుంది అని కానీ అరుదుగా స్త్రీలలో ఈ సమస్య వస్తుంది అన్నారు. పెద్ద ఆపరేషన్ లు సైతం ఇప్పుడు మన హాస్పిటల్ లో వున్న అత్యాధునిక పరికరాలతో ఉన్నత ప్రమానాలతో తక్కువ ఖర్చుతో ఇప్పుడు మన మధిర లోనే చేయగలగుతున్నాము అని తెలిపారు....

## చిరు వ్యాపారుల సమస్యపై కలెక్టర్ కి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు మున్సిపల్ పాలకమండలి విజ్ఞప్తి మేరకు కదిలిన అధికార యంత్రాంగం




మధిర ఏప్రిల్ ఒకటి ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుకలెక్టర్ ఆదేశాలతో మధిర కు చేరుకున్న ఆర్డిఓ రవీంద్రనాథ్.చిరు వ్యాపారుల దుకాణాల తొలగింపు మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చలు.ఆర్ బి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న షాపులు మెయిన్ రోడ్ లో ఉన్న షాపులను పరిశీలించిన ఆర్డివో రవీంద్రనాథ్.వాస్తవ పరిస్థితులను కలెక్టర్కు నివేదిక అందించనున్నట్లు విలేకరులతో పేర్కొన్న ఆర్డిఓ.జిల్లాలో మిగతా మున్సిపాలిటీలో ఏవిధంగా బడ్డీ కొట్లు తీసివేశారో.. ఇక్కడ అదే విధంగా ఉంటుందని అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై నిన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు మున్సిపాలిటీ పాలకమండలి విజ్ఞప్తి మేరకు కలెక్టర్ గారు స్థానిక పరిస్థితుల పై నివేదిక అందించాలని సూచించడంతో ఆర్డిఓ రవీంద్రనాథ్ మధిర మున్సిపాలిటీ లో స్థానిక అధికారులతో కలిసి పర్యటించి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రవీంద్రనాథ్ విలేకరులతో మాట్లాడుతూ మొత్తం మున్సిపాలిటీలో 197 షాపులు గుర్తించడం జరిగిందని 33 షాపులు తాళాలు వేసి ఉన్నాయని ఉన్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందించడం జరుగుతుందని తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని, కలెక్టర్ రి ఆదేశాల కు స్థానిక రాజకీయ నాయకులు ప్రజలు సహకరించాలని సూచించారు. ఆర్డిఓ రవీంద్రనాథ్ వెంట తాసిల్దార్ రాంబాబు కమిషనర్ రమాదేవి మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి %శీఅ% ప్లానింగ్ అధికారి కుమార్ తదితరులు ఉన్నారు.

## మంచి నీటి బోరు ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



ప్రజా పాలన శేరిలింగంపల్లి న్యూస్ :నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ లో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు బి విటల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచి నీటి బోరు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

త్వరలోనే ఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలు

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



మధిర ఏప్రిల్ 01 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు మోతుకూరు. మధురాష్ట్ర వ్యాప్తం గా ఉపాధ్యాయులు ఎంతో కాలం గా ఎదురు చూస్తున్న లిఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలనులి ప్రభుత్వం త్వరలోనే చేపట్టుటకు నిర్ణయించినట్లు PRTU జిల్లా అధ్యక్షులు మధు పేర్కొన్నారులి. PRTU మధిర మండల శాఖ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు మధు మధిర లో టి.వి.యం, హరిజనవాడ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయ శిక్షణా తరగతుల్లోని ఉపాధ్యాయులను కలుసుకుని ప్రసంగించారు.ఉపాధ్యాయ పరస్పర బదిలీకి పెట్టుకున్న వారికి ఆర్డర్స్ కూడా త్వరలోనే రాబోతున్నట్లు తెలిపారు.317 జి.ఓ తో ఇతర ప్రాంతాలకు బదిలీ కాబడి ఇబ్బందులు పడుతున్న స్పౌజ్ మరియు ఇతర ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లిరాష్ట్ర ప్రభుత్వం వొచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడాన్ని ఆహ్వానిస్తున్నామని ఐతే పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలను చేపట్టాలని కోరారులి.ఉపాధ్యాయులు కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణం గా ఇంగ్లీషు మీడియం లో బోధన పై పట్టు సాధించి విద్యార్థులకు న్యాయం చేయాలని పిలుపు నిచ్చారు.మధు వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డిలిజిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జి.సుజాత,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము.శ్రీనివాసరావురాష్ట్ర బాధ్యులు కె.జయరాజు,ఎస్.కె. మదర్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు సి.హెచ్.వి.రవికుమార్, జి.కిరణ్ కుమార్ నాయకులు బుసా.కోటేశ్వరరావు, కొలగానిప్రసాదరావు, టి.కృష్ణారెడ్డి, కె.శాంతబాబు, ఎం.కృష్ణయ్య, ఎం.డి.జమీర్, ఎన్.కళావతి, ఎల్.అప్పారావు, తెల్లమేకల.శ్రీనివాసరావు, ఎన్. లూఖ్య తదితరులు పాల్గొన్నారు.

## కోతలు లేని కరెంటు రైతులకు అందించాలి: బీజేపీ



సారంగాపూర్, ఏప్రిల్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలంలో తహశీల్దార్ శ్రీలతకు బీజేపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెప్పి కనీసం 9 గంటలైనా నిరంతరాయంగా విద్యుత్ అందించకుండ రైతులను ఇబ్బందికి గురి చేస్తు రైతులు వేసుకున్నటువంటి పంట పొలాలు ఆరిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెరాస ప్రభుత్వం కోతలు లేని కరెంటును రైతులకు సరఫరా చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్దెల గంగరాజం ధీటి వెంకటేష్ ఆకుల పొచన్న నిమ్మల ఉదయ్ రాఘవేంద్ర ప్రశాంత్ తిరుపతి శ్రీనివాస్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం స్వాగతం పలికిన న్యాయవాదులు



మధిర ఏప్రిల్1ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు బార్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించింది .అధ్యక్షులుగా %ఎశీయవసశ్రీఖ% పుల్లారావు కార్యదర్శిగా కోట జ్ఞానేశ్, ఉపాధ్యక్షులుగా గంధం శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా భైరవభట్ల వెంకటరమణ రావు తమ బాధ్యతలను స్వీకరించారు . ఈ సందర్భంగా మాట్లాడు నూతనంగా ఏర్పాటు బార్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ న్యాయవాదులు అనంతరం నూతనంగా బాధ్యతలు తీసుకొని న్యాయవాదులు అభినందనలు తెలుపుతూ బార్ అసోసియేషన్ సమస్యలపై కలిసికట్టుగా పని చేస్తామని వారు తెలిపారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి కోటేశ్వరావు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు మోహన్ దాస్ పూర్ణచంద్రరావు రమేష్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

# భీం పాత్రపై విజయేంద్రప్రసాద్ షాకింగ్ కామెంట్స్





ట్రిపుల్ ఆర్.. యావత్ ప్రపంచం మొత్తం ఈ పేరు మారుమ్రోగిపోతోంది. ఎక్కడా విన్నా.. చూసినా దీనిపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది. స్టార్ హీరోలు యంగ్ టైగర్ ఎన్టీఆర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి సారి కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ మూవీ కావడంతో ఈ చిత్రంపై ప్రారంభం నుంచే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దాదాపు మూడున్నరేళ్లుగా ఈ సినిమా కోసం ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు. వారి ఎదురుచూపులకు తెరదించుతూ ఎట్టకేలకు ఈ మూఏవీ మార్చి 25న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది.విడుదలైన తొలి రోజు తొలి షో నుంచే ఈ మూవీ పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ గా యునానిమస్ టాక్ ని సొంతం చేసుకుంది.కొమురం భీం పాత్రలో నటించిన ఎర్టీఆర్ అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించిన రామ్ చరణ్ అద్భుతంగా నటించారని ప్రేక్షకులు వారిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. విదేశీయులు సైతం మన తెలుగు సినిమాకు బ్రహ్మరథం పడుతూ యుఎస్ లోని డల్లాస్ లాస్ ఎంజిల్స్ కు సంబంధించిన వారు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు.దీంతో ట్రిపుల్ ఆర్ కు విదేశీయుల్లోనూ క్రేజ్ పెరుగుతోంది. తెలుగు రాని వారు కూడా తెలుగు సినిమాని చూస్తూ ఈ మూవీని మీరు కూడా చూడండి.. ఎంకరేజ్ చేయండి అంటూ ప్రచారం చేస్తుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. బాహుశా ఓ తెలుగు సినిమాకు విదేశీయులు ప్రచారం చేయడం ఇదే తొలిసారేమో. అయితే ఈ విషయంలో ట్రిపుల్ ఆర్ అరుదైన ఘనతని సాధించినట్టే అంటున్నారు ట్రేడ్ జనం.ఇదిలా వుంటే ఈ చిత్రంలోని ఎన్టీఆర్ పోషించిన కొమురం భీం పాత్రపై రచయిత రాజమౌళి ఫాదర్ విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్టీఆర్ ఈ చిత్రంలో కొమరం భీం పాత్రలో నటించారు. ఓ సన్నివేశంలో ఆయన నటించిన తీరు ప్రేక్షకుల హృదయాల్ని కదిలించేదిగా వుంది.ఈ సన్నివేశం చూసిన వాళ్లంతా బరువెక్కిన హృదయంతో భావోద్వేగానికి లోనవుతున్నారు. అంత అద్భుతంగా ఎన్టీఆర్ ఆ సన్నివేశంలో నటించి కంటతడి పెట్టించారు. కొమురం భీముడో.. కొమురం భీముడో.. అంటూ సాగే పాటలో ఎన్టీఆర్ అభినయం స్పీచ్ లెస్ .. అని కొనియాడారు.

# టైగర్ కోసం పాపులర్ మోడల్




మాస్ మహారాజా రవితేజ జోరు పెంచేశారు. 'ఖిలాడీ' మూవీ రిలీజ్ తరువాత బ్యాక్ టు బ్యాక్ మూవీస్ ని సెట్స్ పైకి తీసుకెళ్లారు. ఈ ఉగాది సందర్భంగా మరో మూవీని పట్టాలెక్కించబోతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రవితేజ హీరోగా రూపొందుతున్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. స్టూవర్టు పురం బందిపోటు దొంగగా పాపులర్ అయిన వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వంశీ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీని ఉగాది సందర్భంగా లాంఛనంగా చిత్ర బృందం ప్రారంభించబోతోంది.ఇందులో రవితేజ రాబిన్ హుడ్ తరహాలో సాగే రియల్ క్యారెక్టర్ టైగర్ నాగేశ్వరరావు గా కనిపించబోతున్నారు. ఇందులో ఆయనకు జోడీగా ఇద్దరు హీరోయిన్ లు నటించనున్నారు. ప్రధాన హీరోయిన్ గా బాలీవుడ్ హీరోయిన్ క్రితిసనన్ సోదరి నుపూర్ సనన్ నటించబోతోంది. గురువారం ఈ విషయాన్ని ప్రకటించిన చిత్ర బృందం తాజాగా శుక్రవారం మరో హీరోయిన్ ని అధికారికంగా ప్రకటించారు. పాపులర్ మోడల్ నటి గాయత్రీ భరద్వాజ్ ఇందులో సెకండ్ హీరోయిన్ గా కనిపించబోతోంది. 2018 కలర్స్ మిస్ ఫెమినా మిస్ ఇండియాగా టైటిల్ ని సొంతం చేసుకున్న గాయత్రీ భార్గవి పలు కమర్షియల్ యాడ్స్ లోనూ నటించి పాపులర్ గా మారింది. అలాగే ఫేమస్ వెబ్ సిరీస్ 'ధిన్ డోరా' తో నటిగా ఎంట్రీ ఇచ్చి మంచి పేరు తెచ్చుకుంది. ఇలా నుపూర్ సనన్ గాయత్రీ భార్గవి వంటి ఉత్తరాది భామలు 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రానికి యాడ్ కావడంతో హిందీలోనూ ఈ చిత్రానికి క్రేజ్ ఏర్పడే అవకాశాలు వున్నాయని ఆ కారణంగానే ఈ ఇద్దరు భామలని చిత్ర బృందం ఫైనల్ చేసుకుందని చెబుతున్నారు. ఇక వాస్తవిక సంఘటనల ఆధారంగా యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందనున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్ తో పాన్ ఇండాయా స్థాయిలో నిర్మించబోతున్నారు. రీసెంట్ గా విడుదలై దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'ది కశ్మీర్ ఫైల్స్' చిత్ర నిర్మాతల్లో ఒకరైన అభిషేక్ అగర్వాల్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించబోతున్నారు.ఉగాది సందర్భంగా హైదరాబాద్ లో మాదాపూర్ లోని హెచ్ ఐ సీసీలో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో లాంచ్ చేయబోతున్నారు. ఇదే ఈ వెంట్ లో రవితేజ ప్రీ లుక్ ని కూడా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఈ మూవీ అత్యంత భారీ స్థాయిలో విడుదల కానుంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం శ్రీకాంత్ విస్సా డైలాగ్స్ ఛాయాగ్రహణం ఆర్ మధి ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్ల.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com





## మరో మైలు స్టోన్ ను టచ్ చేసిన "అరబిక్ కుతు"

విజయ్ హీరోగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం బీస్ట్. కామెడీ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం లో విజయ్ సరసన హీరోయిన్ గా పూజా హెగ్డే నటించగా, ఈ చిత్రం విడుదల కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన అరబిక్ కుతు పాటకి సెన్సేషన్ రెస్పాన్స్ వస్తోంది. ఈ పాట ఇప్పటి వరకూ యూ ట్యూబ్ లో 250 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం జరిగింది. హాలమితీ హాబిబో అంటూ సాగే ఈ పాట ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 13 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.



# సుక్కు.. చిరుని మరింత యంగ్ గా మార్చేశారే.. ఏంటీ కథ?



స్టార్ డైరెక్టర్ సుకుమార్ ప్రతిభ గురించి అందరికి తెలిసిందే. ఆయనతో సినిమా చేయాలని చాలా మంది స్టార్ హీరోలు ఎదురుచూస్తుంటారు. కారణం ఆయన హీరో పాత్రని తెరపై ఆవిష్కరించే తీరు భిన్నంగా వుంటుంది కాబట్టి. ఇప్పటి వరకు ఆయన తనదైన మార్కు ఫార్ములాతో సినిమాలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన వర్క్ చేసిన హీరోలని కొత్త కోణంలో ఆవిష్కరించి వారికి ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చారు. బన్నీని ఆర్య ఆర్య 2 రీసెంట్ గా పుష్ప చిత్రాలతో ప్రత్యేకంగా పోట్రేట్ చేసి తనని ఈ మూవీతో పాన్ ఇండియా స్టార్ గా మార్చారు.'100 %' లవ్'తో నాగచైతన్యని వన్ నేనొక్కడినే చిత్రంతో మహేష్ ని నాన్నకు ప్రేమతో చిత్రంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ని రంగస్థలంతో రామ్ చరణ్ ని సరికొత్త పంథాలో ఆవిష్కరించి హీరోలుగా వీరికి ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చిపెట్టారు. ఇటీవల ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేసిన పుష్ప సుకుమార్ కెరీర్ నే మార్చేసింది. అంతే కాకుండా బన్నీని పాన్ ఇండియా స్టార్ గా మార్చింది.దక్షిణాదిలో రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన ఈ మూవీ ఉత్తరాదిలో 100 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి సరికొత్త చరిత్రకు నాందిపలికింది.ఈ మూవీ సాధించిన వసూళ్లు ఇప్పుడు బాలీవుడ్ స్టార్స్ కు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఓ ప్రాంతీయ సినిమా నేషనల్ వైడ్ గా భారీ వసూళ్లని రాబట్టిందంటే ఆ ఘనత బన్నీతో పాటు సుకుమార్ దే అనడంతో ఎలాంటి సందేహం లేదు. హీరోలని ప్రత్యేకంగా చూపించే సుకుమార్ తాజాగా మెగాస్టార్ చిరంజీవిని మరింత యంగ్ గా చూపించి ఆశ్చర్యపరిచారు.దీనికి సంబంధించిన ఫొటోలని మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. వివరాల్లోకి వెళితే.. ఓ రియల్ ఎస్టేట్ కు సంబంధించిన యాడ్ ఫిల్మ్ ని తాజాగా స్టార్ డైరెక్టర్ సుకుమార్ రూపొందించారు. ఈ యాడ్ ఫిల్మ్ కోసం తొలిసారి సుకుమార్ డైరెక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి నటించారు. ఫార్మల్ డ్రెస్ లో చిరు అచ్చం కాలేజీ స్టూడెంట్ లా ఈ యాడ్ లో కనిపిస్తున్నారు. ఆయన వయసు చాలా వరకు తగ్గిపోయిందా? మళ్లీ యంగ్ హీరో అయిపోతున్నారా? అనేంతగా చిరు లుక్ అందరిని షాక్ కు గురిచేస్తోంది. తాజా యాడ్ కి సంబంధించిన ఫొటోలని అభిమానులతో పంచుకున్న మెగాస్టార్ దర్శకుడిగా సుకుమార్ ప్రతిభ అందరికి తెలిసిందే. ఓ యాడ్ ఫిల్మ్ కోసం వారి దర్శకత్వంలో నటించాను. షూటింగ్ ని చాలా ఎంజాయ్ చేశాను అని ట్వీట్ చేశారు. చిరంజీవి నటించిన ఆచార్య ఏప్రిల్ 28న విడుదలకు సిద్ధమవుతోంది. మరి కొన్ని చిత్రాలు చిత్రీకరణ దశలో వున్నాయి.










Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989